సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
WWW.SAKSHYAM.COM
హైదరాబాద్ | గురువారం 21 మే 2026
సంపుటి: 17 | సంచిక: 143
పేజీలు: 08 | వెల: రూ.2:00



Sindhu HOSPITALS
హైటెక్ సిటీ, హైదరాబాద్
+91 40 4545 4545


## వైద్య సేవలు ప్రారంభం


Sindhu HOSPITALS
హైటెక్ సిటీ, హైదరాబాద్
+91 40 4545 4545

## ఆరోగ్యవంతమైన సమాజం దిశగా మా ముందడుగు!

క్యాన్సర్‌కు ప్రత్యేక వైద్య సేవలతో పాటు, అత్యాధునిక మల్టీ సూపర్ స్పెషాలిటీ సేవలను లాభాపేక్షలేని దృక్పథంతో అందించడమే సింధు హాస్పిటల్స్ ప్రధాన లక్ష్యం.

**నాణ్యమైన వైద్యం ... ఆరోగ్య భద్రత ... అందరికీ అందుబాటులో ... సమాజ శ్రేయస్సు కొరకై**
పూర్తి స్థాయిలో అందించగలిగిన వైద్య మూలికా సదుపాయాలు మరియు

**1500+** పడకల సామర్థ్యం | **700+** నిపుణులైన వైద్యుల | **2700+** నిబద్ధత గల నర్సింగ్ సిబ్బంది | **4800+** పారామెడికల్ మరియు సహాయక సిబ్బంది

**30+** ప్రత్యేక సూపర్ స్పెషాలిటీ విభాగాలు | **200+** ఓపీ కన్సల్టేషన్ గదులు | **15** ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక క్యాంపస్

### క్యాన్సర్ స్పెషాలిటీలు

సర్జికల్ ఆంకాలజీ | హెమటో-ఆంకాలజీ – పెద్దలు & పిల్లలు | బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్
మెడికల్ ఆంకాలజీ రేడియేషన్ ఆంకాలజీ | న్యూక్లియర్ మెడిసిన్

### మల్టీ సూపర్ స్పెషాలిటీలు

అనస్థీషియాలజీ | బ్లడ్ సెంటర్ | కార్డియాలజీ | కార్డియో-థొరాసిక్ & వాస్కులర్ సర్జరీ | కార్డియాక్ & న్యూరో ఎలక్ట్రోఫిజియాలజీ
క్లినికల్ సైకాలజీ | క్రిటికల్ కేర్ మెడిసిన్ | డెంటల్ & మాక్సిల్లోఫ్యాషియల్ సర్జరీ | ఎమర్జెన్సీ మెడిసిన్ | ఈఎన్‌టి | హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్
ఇంటర్నల్ మెడిసిన్ | ఇంటర్వెన్షనల్ రేడియాలజీ | కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ | మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ | మెడికల్ ఇమేజింగ్
మెడికల్ లేబొరేటరీ | నెఫ్రాలజీ | న్యూరాలజీ | న్యూరోసర్జరీ | న్యూట్రిషన్ & డైటెటిక్స్ | అప్తాల్మోలజీ
ఆర్థోపెడిక్స్ & జాయింట్ రీప్లేస్‌మెంట్ | పీడియాట్రిక్స్ | ఫిజియోథెరపీ | ప్లాస్టిక్ & రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ | పల్మనాలజీ | రోబోటిక్ సర్జరీ
సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ | ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ | యూరాలజీ

### సమాజ కేంద్రిత ఆరోగ్య సేవలు

ప్రివెంటివ్ ఒంకాలోజి | మొబైల్ హెల్త్ స్క్రీనింగ్ | ధర్మశాల

NABH ACCREDITED
HOSPITAL
BLOOD BANK






**సింధు హెల్త్ క్యాంపస్, HITEC CITY, హైదరాబాద్ – 500084**
info@sindhuhospitals.com | sindhuhospitals.com

# సంపాదకీయం

## ట్రంప్ అధికారాలకు కత్తెర

ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..తనకేమీ పట్టనట్టు ట్రంప్ మహాశయుడు ఫిడేల్ వాయిస్తున్నాడు. యుద్ధం ..యుద్ధం అంటూ కలవరిస్తున్నారు. ఇరాన్‌పై దాడులు తప్పవని హెచ్చరిస్తున్నాడు. అయితే పశ్చిమాసియా యుద్ధానికి సంబంధించి తాజాగా తీవ్ర ఉత్కంఠ పరిణామాలు చకచకా చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం తెరవెనక సాగుతున్న చర్చల్లో ఒప్పందం కుదరకుంటే... 2–3 రోజుల్లోనే.. లేదంటే వచ్చే వారం ఆరంభంలో తాము ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీంతో మరోమారు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇప్పటికే అమెరికా సహా అన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నా ట్రంప్ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్ళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. దీంతో అయినా ట్రంప్ దూకుడు ఆగతుందా అన్నది చూడాలి. ఇకపోతే ఇరాన్‌తో భారీస్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, అవి సఫలమై.. మా దాడి ప్రణాళిక శాశ్వతంగా అటకెక్కుతుందని ఆశిస్తున్నా అంటూ ట్రంప్ తాజాగా వెల్లడించాక ఈ తీర్మనం వచ్చింది. టెహ్రాన్ చేతికి అణ్వాయుధాలు దక్కకుండా ఉండే ఒప్పందం మాకు ఆమోదయోగ్యమవుతుందని శ్వేతసౌధంలో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై భారీ స్థాయిలో వెంటనే దాడులు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని తమ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మంగళవారమే భారీ స్థాయిలో దాడులు జరపాలనుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే అరబ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు చివరి నిమిషాల్లో ఆ ప్రణాళికను తాత్కాలికంగా పక్కనపెట్టానన్నారు. టెహ్రాన్‌తో చర్చలు సీరియస్‌గా సాగుతున్నాయని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదిరే అవకాశాలు ఉండటం వల్లే దాడుల నిర్ణయాన్ని ప్రస్తుతానికి ఉపసంహరించుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో ట్రంప్ వ్యవహాఇర శైలి చూస్తుంటే ఆయన దేనికైనా తెగిస్తాడని అనుకోవాలి. ఇకపోతే ఇరాన్ కూడా గట్టిగానే సమాధ్యానం ఇస్తోంది. అమెరికా–ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేస్తే.. తాము యుద్ధరంగంలో కొత్త సాధనాలతో, సరికొత్త విధానాల్లో విరుచుకుపడతామని ఇరాన్ హెచ్చరించింది. తమను దిగ్బంధించడం, ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని పేర్కొంది. టెహ్రాన్‌లోని వాలియాస్ స్క్వేర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆ దేశ సైన్యాధికారి బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ అక్రమీనియా ఈ వ్యాఖ్యలు చేశారు. తమ సాయుధ దళాలు గతంలో కంటే ఇప్పుడు మరింత బలంగా, సన్నద్ధంగా ఉన్నాయని ఇరాన్ పేర్కొంది. సైన్యం ట్రిగ్గర్‌పై వేలు పెట్టి సిద్ధంగా ఉందని హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను హతమారిస్తే.. 58 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.560 కోట్లు) బహుమతిగా ఇస్తామని ఇరాన్ త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు 'ఇస్లామిక్ రిపబ్లిక్ భద్రతా దళాల ప్రతిచర్య' పేరిట బిల్లును సిద్ధం చేస్తున్నట్లు ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ ఇబ్రహీమ్ అజీజ్ తెలిపారు. దీనిపై త్వరలోనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. తమ దేశంలోని బరకాహ్ అణు విద్యుత్కేంద్రంపై ఇటీవల దాడి చేసిన డ్రోన్లు ఇరాక్ భూభాగం నుంచి దూసుకొచ్చాయని యూఏఈ రక్షణ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇరాన్ మద్దతున్న షియా మిలీషియాలు వాటిని ప్రయోగించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ ఇటీవల చేసిన దాడులు పర్యావరణానికి హానికరంగా మారి, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ ఆయిల్ రిగ్÷నైరీపై జరిగిన ఓ దాడితో సముద్ర జలాల్లోకి చమురు చేరి.. అలల ద్వారా పర్షియన్ గల్ఫ్‌లోని శిద్వార్ దీవిపైకి కొట్టుకొచ్చింది. అది జనావాసాల్లేని దీవి. వణ్యప్రాణులు చాలానే ఉన్నాయి. చమురు వ్యాప్తితో వాటి మనుగడకు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇవన్నీ ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయి. అమెరికా దూకుడు తగ్గకుంటే ప్రపంచంలో ఆర్థిక, ఆహార సంక్షోభం తీవ్రం కానుంది. ఇప్పటికే గల్ఫ్ దేశాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయి. ఇది మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉంటి. ఖతార్ లాంటి దేశాల్లో ఆహార కొరత తీవ్రంగా ఉంది. వారి వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో శాంతి చర్చలకు ప్రపంచ దేశాలు ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది.

## సెప్టెంబర్ 12, 13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

మూడవపేజీ తరువాయి..

పర్యటనపై ఇప్పటికే అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.
2019లో జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించారు. ఆ తరువాత 2020లో గాల్వాన్ లోయలో ఇరు దేశాల మధ్య తలెత్తిన ఘర్షణలు, 2022లో తవాంగ్ బోర్డర్ వద్ద ఉద్రికత్తల కారణంగా కొంతకాలం పాటు పరిస్థితులు గంభీరంగా మారాయి. ఆ తరువాత రష్యాలో కజాన్ వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ, జిన్‌పింగ్‌లు సమావేశమయ్యారు. భౌగోళిక రాజకీయాలు, ఇరాన్ యుద్ధం విషయంలో బ్రిక్స్ కూటమిలో భేదాభిప్రాయాలు నెలకొన్నాయన్న వార్తల నడుమ తాజా సమావేశాలకు రష్యా, చైనా అధినేతలు హాజరుకానున్నారు. ఇటీవల జరిగిన బ్రిక్స్ విదేశాంగ శాఖ మంత్రులు, ప్రతినిధుల సమావేశంలో భేదాభిప్రాయాల కారణంగా దేశాల సంయుక్త ప్రకటన ఏదీ వెలువడలేదు.






# పుష్కర వేళా..

మూడవపేజీ తరువాయి..

తెలిపారు. మే 21వ తేదీ ఉదయం 5:43 గంటలకు తొలి పుష్కర స్నానంతో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభంకానున్నాయి. తొలి పుష్కర స్నానం కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ చేయనుండగా, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం కానుంది. 12 రోజుల పాటు కొనసాగే ఈ పుష్కరాలకు సుమారు 30 నుంచి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.30.63 కోట్లతో భారీ ఏర్పాట్లు చేపట్టింది. పుష్కర ప్రాంతంలో భద్రత కోసం 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 100 మంది గజ ఈతగాళ్లను నియమించడంతో పాటు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, సేఫ్టీ బోట్లను మోహరించారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యేక హారతి, తెప్పోత్సవాలకు కూడా భారీ ఏర్పాట్లు చేశారు.



అదనంగా రూ.1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయగా, నాగేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేశారు. మీడియా సెంటర్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల సందర్భంగా జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద కాయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పుష్కరాల పనుల కోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్ల నిధులను కేటాయించింది. కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం చేస్తారు. పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లు పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 21 వ తేదీ నుండి జూన్ 1 వతేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలతోపాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్, నదీ ప్రాంతంలో నియమించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1.20కోట్లలతో ప్రత్యేకంగా మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి నాగేంద్ర స్వామి ఆలయాన్ని 30 లక్షలతో పునర్నిర్మాణం చేశారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించే హారతి, హోమాలు, తెప్పోత్సవం లకు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టారు. పుష్కరాలకు హాజరయ్యే వారి సౌకర్యార్థం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించారు. దాదాపు 500 టాయిలెట్లు ప్రత్యేకగా ఏర్పాటు చేయడంతోపాటు తాగునీటి కోసం రెండు ఓ.హెచ్.ఆర్.సి లను నిర్మించారు. వాహనాల కోసం ఏర్పాటు చేసిన 23 పార్కింగ్ కేంద్రాలలోనూ తాగునీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేశారు. కాళేశ్వరం పుష్కర ఘాట్ లోని 23 జోన్లలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 300 మంది వైద్యాధికారులు, పారా మెడికల సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులు నియమించారు. మహాదేవ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెఫరల్ ఆసుపత్రిగా ఏర్పాటు చేశారు. ఈసారి సరస్వతీ అంత్య పుష్కారాలకు లక్షా 70 వేల వాహనాలు వస్తాయని అంచనా వేసి వీటికి గాను 245 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. పార్కింగ్ ఏరియాలతో పాటు ఘాట్స్, టెంపుల్ తదితర ప్రాంతాలలో 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డీ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ 12 రోజులపాటు పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకుగాను 300 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించారు. పుష్కార ఘాట్లలో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టారు.

సరస్వతి అంత్య పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఈ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. బుధవారం వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో కంచి పీఠాధిపతి విజయేంద్రస్వామితో కలిసి కొండ సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం బయట మంత్రి కొండా సురేఖ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంత్య పుష్కరాలకు రూ. 200 కోట్లకు పైగా నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. రోజుకు ఒక స్వామీజీ



స్నానంతో ఈ పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పుష్కరాలు జరిగే ఈ పది రోజులు.. 10 మంది పీఠాధిపతులు వస్తారని వివరించారు. కాళేశ్వరంలో జరిగే ఈ సరస్వతి పుష్కరాల్లో ప్రతి రోజు సాయంత్రం గోదావరి హారతి ఇస్తారని చెప్పారు. లాగే ఈ పుష్కరాల సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామని కొండా సురేఖ వివరించారు. ఈ పుష్కరాల సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున సేవలందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం వరకు దేవాలయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. గురువారం నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద సరస్వతి నది అంత్య పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. మే 21 నుంచి జూన్ 1వ తేదీ వరకు మొత్తం 12 రోజుల పాటు ఈ అంత్య పుష్కరాలు జరుగనున్నాయి.

## రూపాయి విలువ పడిపోకుండా ఆర్బీఐ దిద్దుబాటు చర్యలు

మూడవపేజీ తరువాయి..

డాలరు – రూపాయి బై, సెల్ స్వాప్ వేలాన్ని చేపట్టనుంది. మే 26వ తేదీన వేలం ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయి విలువ పతనమవుతోంది. దీంతో బై, సెల్ స్వాప్ వేలం నిర్ణయం తీసుకుంది. పరిస్థితులకు అనుగుణంగా మూడేళ్ల కాలపరిమితితో రూపాయి – డాలర్ బై, సెల్ స్వాప్ వేలాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆర్బీఐ తెలిపింది. మార్కెట్‌లో నగదు లభ్యతను పెంచడానికి ఆర్బీఐ బై, సెల్ స్వాప్ విధానాన్ని అనుసరిస్తుంటుంది. వాణిజ్య బ్యాంకులు తమ వద్ద ఉన్న డాలర్లను ఆర్బీఐకి విక్రయించి, దానికి సమానమైన రూపాయలను పొందడమే ఈ విధానం. మూడేళ్ల గడువు ముగిసిన తర్వాత అంతే మొత్తంలో డాలర్లను ముందే నిర్ణయించిన ప్రీమియం ధరతో తిరిగి కొనుగోలు చేయడానికి బ్యాంకులు ఒప్పందం చేసుకుంటాయి. ఈ విధానం ద్వారా




బ్యాంకులకు నిధుల లభ్యత పెరుగుతుంది. మరోవైపు ఆర్బీఐ వద్ద విదేశీ మారకం నిల్వలు పెరుగుతాయి. అప్పుడు రూపాయి పతనం ఆగిపోతుంది.

## మెడికల్ షాపుల బంద్ విజయవంతం

మూడవపేజీ తరువాయి..

దేశవ్యాప్తంగా మెడికల్ దుకాణం బంద్ విజయవంతమైంది. ఈ మేరకు మెడికల్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మెడికల్ షాపులు బంద్ పాటిస్తూ కొద్దిసేపు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు చేయడం అధికంగా డిస్కౌంట్ ఇవ్వడం ద్వారా నాసిరకమైన మందులు మార్కెట్లో చలామణి అవుతున్నాయని, దీని ద్వారా చిన్న మెడికల్ షాపుల పై తీవ్ర ప్రభావం చూపడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోకపోవడంతో దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ పాటిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 817 జీవోను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## మెటాలో భారీగా ఉద్యోగుల తొలగింపు

మూడవపేజీ తరువాయి..

వర్క్‌ఫ్రమ్ హోమ్ చేయాలని చెప్పి.. సడన్‌గా లేఆఫ్ మెయిల్స్ పంపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ విషయం నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సింగపూర్, యూఎస్, యూకే వంటి ప్రాంతాల్లోని ఉద్యోగులకు తొలుత ఇంటినుంచే పని చేయాలని కంపెనీ తెలిపింది. అందుకు వారు సిద్ధమవుతుండగా.. సరిగ్గా తెల్లవారు జామున ప్రభావిత ఉద్యోగులకు లేఆఫ్ మెయిల్స్ పంపింది. ఎలాంటి గందరగోళం జరగకుండా ఉండేందుకు సంస్థ ఇలాంటి చర్యలు తీసుకున్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ చర్యపై నెట్టింట తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక, మెటా తన సింగపూర్‌లోని టీమ్‌కు తొలుత ఈ మెయిల్స్ పంపించింది. ఉదయం 4 గంటలకు భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 1:30 గంటలకు వారికి అవి అందాయి. ఈ తొలగింపులకు ముందు ప్రపంచవ్యాప్తంగా మెటాలో దాదాపు 78 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. తాజాగా 10 శాతం అంటే.. దాదాపు 8,000 మందిని ఉద్యోగం నుంచి తొలగించనుంది. ఇందులో ఎక్కువగా ఇంజినీరింగ్, ప్రొడక్ట్ బృందాలు ప్రభావం కానున్నట్లు తెలుస్తోంది. కాగా.. ఈ ఏడాది చివర్లో కంపెనీ మరికొన్ని తొలగింపులు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. 7వేల మందిని ఏఐ విధుల్లోకి మార్చనున్నట్లు మెటా హెచ్‌ఆర్ చీఫ్ జానెలలె గేల్ ఇప్పటికే తెలిపారు.

## జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే

మూడవపేజీ తరువాయి..

జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించారు. సంక్షేమ పథకాల అమలుకు కులగణన తప్పనిసరి అని స్పష్టం చేసింది. కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. ఈ అంశంలో కోర్టుల జోక్యం ఉండదని స్పష్టం చేసింది. జన గణన.. కుల ప్రాతిపదికన జరగాలా వద్దా అనేది విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. వెనుకబడిన తరగతికి చెందిన వారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం తెలుసుకోవాల్సి ఉందని ఈ ధర్మాసనం వ్యాఖ్యానించింది. నగణన నుంచి కులగణనను మినహాయించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం తిరస్కరించింది. ఈ అంశం ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తుందని వివరించింది. అందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని తెలిపింది. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జయమల్యా బాగ్చీ, విపుల్ పంచోలీతో కూడిన ధర్మాసనం విచారించింది.



సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 17 | సంచిక: 143

పేజీలు: 08 | వెల: రూ.2:00

హైదరాబాద్ | గురువారం 21 మే 2026

Published from Hyderabad, Vijayawada.


## ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం



**యుద్ధ అధికారాలను పరిమితం చేస్తూ తీర్మానం**

వాషింగ్టన్,మే20(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ క్లళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. ఫిబ్రవరి చివరిలో ఇజ్రాయెల్‌తో కలిసి ట్రంప్ ఇరాన్ పై యుద్ధానికి దిగారు. యుద్ధంపై ట్రంప్ అధికారాలను పరిమితం

మిగతా 4 లో..



## జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే

**వ్యతిరేకిస్తూ వచ్చిన పిటిషన్లు తిరస్కరణ**

న్యూఢిల్లీ,మే20(సాక్ష్యం): కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

మిగతా 2 లో..




## మెటాలో భారీగా ఉద్యోగుల తొలగింపు

**వర్క్‌ఫ్రమ్ హోమ్ అంటూనే సడన్‌గా లేఆఫ్స్**

న్యూఢిల్లీ,మే20(సాక్ష్యం): ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాలో ఉద్యోగ తొలగింపులు ప్రారంభమయ్యాయి. సంస్థ తొలుత తమ ఉద్యోగులకు

మిగతా 2 లో..





## మెడికల్ షాపుల బంద్ విజయవంతం

హైదరాబాద్,మే20(సాక్ష్యం): ఆన్‌లైన్ మందుల అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 817 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు

మిగతా 2 లో..

## సెప్టెంబర్ 12, 13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

- న్యూఢిల్లీ వేదికగా జరగనున్న సమావేశాలు
- పుతిన్, చైనా అధినేత జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశం





న్యూఢిల్లీ,మే20(సాక్ష్యం): భారత్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్నది. దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరుకానున్నట్టు తెలుస్తోంది. న్యూఢిల్లీ వేదికగా జరగనున్న ఈ సమావేశాలకు పుతిన్ హాజరవుతారని దక్షిణాఫ్రికాలోని రష్యా ఎంబసీ ధ్రువీకరించినట్టు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. జిన్‌పింగ్ కూడా ఈ సమావేశాలకు హాజరయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తోంది. అయితే, చైనా అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు. జిన్‌పింగ్ భారత

మిగతా 2 లో..

## రూపాయి విలువ పడిపోకుండా ఆర్బీఐ దిద్దుబాటు చర్యలు

న్యూఢిల్లీ,మే20(సాక్ష్యం): భారత కరెన్సీ రూపాయి రోజురోజుకూ క్షీణిస్తోంది. రూపాయితో డాలర్ మారకం విలువ 96ను దాటి పడిపోయింది. దీంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రంగంలోకి దిగింది. ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకింగ్ వ్యవస్థలోకి నగదు లభ్యతను పెంచడానికి 5 బిలియన్ డాలర్ల విలువైన

మిగతా 2 లో..



## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తం కావాలి

కలెక్టర్లు తగు జాగ్రత్తలు తీసుకునేలా చూడా

దిశానిర్దేశం చేయాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్,మే20(సాక్ష్యం): తీవ్రమైనవడ గాలులు, ఎండ తీవ్రతపై వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రతఎక్కువగా ఉండనున్నందున ఆయా జిల్లాల అధికారులు అవసర మైన జాగ్రత్తలుతీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినసంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేకశ్రద్ధ

మిగతా 4 లో..

# నెట్ జీరో సిటీ తరహాలో ఫ్యూచర్ సిటీ

జూన్‌లో ఫ్యూచర్ సిటీ ఇండ్రస్టియల్ పార్క్‌లో పరిశ్రమలకు శంకుస్థాపన జరిగేలా చూడాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భూములు కేటాయించిన వెంటనే నిర్మాణాలు మొదలు పెట్టాలనే నిబంధన విధించాలని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణ కోసం ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందుకోసం ఆకర్షణీయమైన లోగో, వెబ్ సైట్, ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు.

- అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతుల కల్పన
- ఐటీ రంగాన్ని అన్ని జిల్లాలకూ ఐటీ విస్తరణ
- 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి
- హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్లు
- డేటా సిటీ కోసం 1500 ఎకరాల భూ సేకరణ
- ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ సూచన

హైదరాబాద్,మే20(సాక్ష్యం): ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. నిజామాబాద్, కరీంనగర్,వరంగల్ హైవేల వెంట జీసీసీలు, ఐటీ సంస్థలు ఏర్పాటు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు కంపెనీలకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై కూడా సీఎం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో నెట్–జీరో విధానాలు అమలు చేయాలని, ప్రపంచ స్థాయి ఏఐ సదుపాయాలతో 'ఏఐ సిటీ'ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఐటీ , డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీడ్ పెంచారు. ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ లో జరిగిన పరిశ్రమలు,

మిగతా 4 లో..



బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి

# ముందడుగు

గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి

కేంద్ర సహకారం కోరిన డిప్యూటీ సీఎం భట్టి

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో భేటీ

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి ముందడుగుకు కేంద్ర సహకారం కోరారు. కోల్ ఇండియా తరహాలో గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి చూపుతోందని తెలిపారు. గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి చూపుతోందని కిషన్‌రెడ్డికి భట్టి తెలిపారు. కొయ్యగూడెం బ్లాక్-3 కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్-2 మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు.

న్యూఢిల్లీ,మే 20: బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు వనరులకు అదనపు విలువ కల్పించడంతో పాటు, ఇంధన భద్రత, పారిశ్రామిక వినియోగాలు, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన సహకారం, కేంద్ర పథకాల అనుసంధానంలో బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆయన కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మిగతా 4 లో..

## విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

**సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం**

**నిర్మలా సీతారామన్‌ను కోరిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి**



న్యూఢిల్లీ,మే 20: విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి బుధవారం నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం,

మిగతా 4 లో..

## ఆసిఫాబాద్ గడ్డపై 'ఇందిరమ్మ పండుగ'

**జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు సీఎం శ్రీకారం**

**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



కొమరం భీమ్ ఆసిఫాబాద్,మే20(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న పేదల సొంతింటి కలలను నిజం చేసే ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇండ్ల' రెండో విడత కార్యక్రమానికి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వేదిక కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం రాష్ట్ర అబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక,

మిగతా 4 లో..



# పుష్కర వేళా..

- నేటినుంచి సరస్వతీ అంత్య పుష్కరాలు
- భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్న సిఎం రేవంత్
- తొలి పుష్కర స్నానం చేయనున్న విజయేంద్ర సరస్వతి
- హాజరు కానున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- విస్తృతంగా ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం
- ఏర్పాట్లు పూర్తి చేశామన్న మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్,మే 20(సాక్ష్యం): సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ పుష్కర శుభాకాంక్షలు

మిగతా 2 లో..

## స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన రవాణాశాఖ

హైదరాబాద్,మే20(సాక్ష్యం): రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాసంస్థలు జూన్‌లో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు. విద్యార్థులను రవాణా చేసే అన్ని విద్యాసంస్థల బస్సులు , ఇతర వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఫిట్‌నెస్ లేని వాహనాలు, అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకొని నడుపుతున్న వాహనాలు, భద్రతా ప్రమాణాలు పాటించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్ కచ్చితంగా ఉండాలని సూచించారు. వాహనాలలో అనుమతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవర్లకుడ్రైవింగ్ లైసెన్స్ , అనుభవం , ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ÷ర్ ఎక్స్టింగ్విషర్, ఎమ్జ్గ÷న్సీ ఎగ్జిట్ వంటి భద్రతా సౌకర్యాలు, విద్యార్థుల భద్రత కోసం అటెండర్‌ను నియమించాలన్నారు. ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న వాహనాలు లేదా ఓవర్‌లోడ్ చేస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేస్తామన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకునే వాహనాలలో తమ పిల్లలను పంపవద్దని తల్లిదండ్రులకు రవాణా శాఖ సూచించింది.

## అత్తాపూర్ యువతి కిడ్నాప్ కేసు సుఖాంతం

**ఛేజ్ చేయడంతో పారిపోయిన దుండుగులు**

హైదరాబాద్,మే20(సాక్ష్యం): అత్తాపూర్‌లో యువతి కిడ్నాప్ కథ సుఖాంతంగా ముగిసింది. ఎట్టకేలకు యువతిని పోలీసులు ట్రేస్ చేశారు. మలక్‌పేట్‌లోని తన ఇంట్లోనే యువతి సేఫ్‌గా ఉన్నట్లు తెలిపారు. ఫోన్ నంబర్ ఆధారంగా యువతిని పోలీసులు గుర్తించారు. అత్తాపూర్ జోయ్ ఆస్పత్రి వద్ద అర్ధరాత్రి యువతి కిడ్నాప్ అవడం సంచలనం సృష్టించింది. ఓ యువతిని కొందరు వ్యక్తులు థార్ కార్‌లో వచ్చి అందరూ చూస్తుండగానే బలవంతంగా కిడ్నాప్ చేశారు. విషయం తెలిసిన వెంటనే అప్రమత్తమైన పోలీసులు రంగంలోకి దిగారు. యువతిని కిడ్నాప్ చేసిన కారును ఛేజ్ చేశారు. అయితే కిడ్నాపర్లు పోలీసులకు చిక్కకుండా పారిపోయారు. కార్‌కు నంబర్ ప్లేట్ లేకపోవడంతో వివరాలు సేకరించడం పోలీసులకు కష్టంగా మారింది. జోయ్ హాస్పిటల్ హౌస్ కీపింగ్ సూపర్వైజర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యువతిని కొందరు వ్యక్తులు బలవంతంగా కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే కిడ్నాప్‌కు ముందు యువతి ఆస్పత్రి పక్కనే ఉన్న రత్నదీప్ సూపర్ మార్కెట్‌కు వెళ్లి అక్కడ కొన్ని వస్తువులను కొనుగోలు చేసి.. ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ ఫోన్ నంబర్ ఆధారంగా.. మలక్‌పేటకు చెందిన యువతిగా నిర్ధారించారు. అక్కడకు వెళ్లి చూడగా.. యువతి తన ఇంట్లోనే సేఫ్‌గా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## బైక్‌ను ఢీకొన్న లారీ: ఇద్దరు మృతి

యాదాద్రి భువనగిరి,మే20(సాక్ష్యం): యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భువనగిరి బైపాస్ వద్ద హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై అతివేగంగా వచ్చిన ఓ లారీ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతులను చందుపట్ల గ్రామానికి చెందిన జమ్మల లక్ష్మీకాంత్, సంగారెడ్డికి చెందిన వనపర్తి ప్రమోద్‌గా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ధాన్యం నిల్వలకు అదనపు స్థలాలు

అధికారులను ఆదేశించిన కలెక్టర్

నిర్మల్,మే20(సాక్ష్యం): నిర్మల్ జిల్లాలో ధాన్యం నిల్వ చేసేందుకు మరిన్ని స్థలాలు సమకూర్చుకోవాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. నిర్మల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వెంటవెంటనే గోదాములకు తరలించాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యగా అదనంగా ధాన్యం నిల్వ చేయడానికి అవకాశం ఉన్న ప్రదేశాలు సమకూర్చుకోవాలన్నారు. నిరంతరాయంగా తరలింపునకు అనుగుణంగా తగినన్ని లారీలు, హమాలీలు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.వెంకటేశ్వర్లు, కిశోర్‌కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేశ్, డీఆర్డీవో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డీపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇకపోతే నిర్మల్ జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలను పూర్తిగా నిర్మూలించాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జిల్లా శ్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కేవలం మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మకాలు పారదర్శకంగా జరగాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ పక్రియను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. . అందుబాటులో లేని రైతుల వివరాలను వివిధ మార్గాల్లో అన్వేషించాలని సూచించారు.

## జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం

జగిత్యాల,మే20(సాక్ష్యం): జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తూ మృతిచెందారు. శివగంగా ఆలయ కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన చిన్నారులను మన్విత్ (11), మనస్వి (9), షార్విండ్ (7)గా గుర్తించారు. ఈరోజు (బుధవారం) మధ్యాహ్న సమయంలో సరదాగా ఆడుకునేందుకు ఆలయం వద్దకు వెళ్లిన చిన్నారులు.. అనంతరం ఈత కొట్టేందుకు కోనేరులో దిగారు. అయితే ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు. కాపాడాలంటూ కేకలు వేశారు. కొద్దిసేపటి తర్వాత ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కోనేరులో నుంచి వారిని బయటకు తీశారు. ముగ్గురినీ హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు.

# నెట్ జీరో సిటీ తరహాలో ఫ్యూచర్ సిటీ

మూడవపేజీ తరువాయి..

ఐటీ శాఖల రివ్యూ మీటింగ్‌లో రాష్ట్రంలో డిజిటల్ నెట్‌వర్క్, ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించడంపై సీఎం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఏకంగా 1500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఒక సరికొత్త 'డేటా సిటీ'ని ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ప్రకటన



చేశారు. ఈ ప్రతిష్టాత్మక డేటా సిటీ నిర్వహణకు భారీగా నీటి అవసరాలు ఉంటాయని, అందుకోసం ప్యూర్ వాటర్ కాకుండా ఎస్ టీ పీ ల ద్వారా రీసైకిల్ చేసిన నీటిని వినియోగించేలా ఎ÷-లాన్ చేయాలని అధికారులకు సీఎం సూచనలు ఇచ్చారు. అలాగే గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్, పెద్ద పెద్ద డేటా సెంటర్ల ఏర్పాటు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా ద్వితీయ శ్రేణి నగరాలలో కూడా ఈ జీసీసీల ఏర్పాటుపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టేలా సరికొత్త ఐటీ అండ్ ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రాబోయే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ పనులను తక్షణమే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ నెట్‌వర్క్ ప్రాజెక్ట్ అయిన టీ-ఫైబర్ పై సీఎం రేవంత్ రెడ్డి డెడ్‌లైన్ విధించారు. రాబోయే మూడు నెలల్లోగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరిగా నెట్‌వర్క్‌కు కనెక్ట్ కావాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్ ను కూడా మన ఫ్యూచర్ సిటీకే వచ్చేలా చూడాలని, అవసరమైతే దీని కోసం తాను స్వయంగా ప్రధాని మోడీని కలిసి రిక్వెస్ట్ చేస్తానని సీఎం అధికారులతో పేర్కొన్నారు. అలాగే హెల్త్ సిటీ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్ సిటీ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వ సహకారం కోసం చర్చలు జరపాలని సీఎం సూచించారు. కంపెనీలు భూమిపూజలకు సిద్ధంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే దిశగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కంపెనీలు ఎంఓయూలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అన్ని అనుమతులు అందించే విధానాన్ని తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఇతర రాష్టాల్లో్ల అమలవుతున్న ఉత్తమ పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వచ్చే మూడు నెలల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు. టీ-ఫైబర్ ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.54 కోట్లు విడుదలైనట్లు అధికారులు వెల్లడించారు.

# బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి ముందడుగు



మూడవపేజీ తరువాయి..

బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో సమావేశమయ్యారు . ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్ ప్రణాళికలు, బొగ్గు గ్యాసిఫికేషన్ అవకాశాలు, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బొగ్గును కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా, భవిష్యత్ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారితంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, సింగరేణి కూడా ఆ దిశగా ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. కోల్ ఇండియా చేపడుతున్న గ్యాసిఫికేషన్ కార్యక్రమాల తరహాలోనే, సింగరేణి కూడా తన బొగ్గు వనరులను ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతంగా వినియోగించే అవకాశాలను పరిశీలిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సింగరేణి దక్షిణ భారతదేశ బొగ్గు సరఫరా, విద్యుత్ రంగ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థ అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణికి కొత్త బొగ్గు వనరుల సమీకరణ అత్యవసరమని తెలిపారు. గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్స్ పరిధిలోని కొయ్యగూడెం బ్లాక్?ఎఎఎ తెలంగాణ విద్యుత్ అవసరాలకు కీలకమని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఈ బ్లాక్ వేలంలో కేటాయించబడినప్పటికీ నాలుగేళ్లు గడిచినా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాడిచెర్ల కోల్ బ్లాక్ ఎఎ అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ బ్లాక్‌కు సంబంధించి సింగరేణి ఇప్పటికే ప్రీ-మైనింగ్ కార్యకలాపాలు, అన్వేషణ పనులు చేపట్టిందని, మైనింగ్ లీజ్ పక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ అభివృద్ధి సింగరేణి భవిష్యత్ అవసరాలకు, తెలంగాణ విద్యుత్ భద్రతకు కీలకమని చెప్పారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎకు ఓఓఆఖీ చట్టం, 1957లోని సెక్షన్ 5 కింద ముందస్తు అనుమతి మంజూరు చేసి, మైనింగ్ లీజ్ పక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. అంశాలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సింగరేణి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రణాళికలు, కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎ కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులు, సింగరేణి ప్రతినిధులతో త్వరలో సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ పొట్రు, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) శ్రీ కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ గడ్డపై 'ఇందిరమ్మ పండుగ'

మూడవపేజీ తరువాయి..

పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె. హరిత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులతో కలిసి మంత్రి సభాస్థలి, రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్, కాగజ్‌నగర్ మండలం దాదానగర్, సిర్పూర్ పేపర్ మిల్ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి సందర్శించనున్న ప్రాంతాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష 20 వేల ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయనీ, జూన్ నాటికి 2 లక్షల 35 వేల ఇండ్లు పూర్తవుతాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణం ఆర్భాటాలకు మాత్రమే పరిమితమైందని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 4 లక్షల ఇండ్ల నిర్మాణానికి రూ.22,700 కోట్లతో శ్రీకారం చుట్టిందన్నారు. ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా దశలవారీగా రూ.5 లక్షలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.



మొదటి, రెండో విడతలకే పరిమితం కాకుండా అర్హత గల ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే వరకు ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆదివాసీ జిల్లా కొమరం భీమ్ ఆసిఫాబాద్‌లోని కొఠారి గ్రామంలో గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా ఆదివాసీల సొంతింటి కష్టాలను తొలగిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా మహిళను కుటుంబానికి ఆధారస్తంభంగా గుర్తిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2026-28 సంవత్సరాలకు గాను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం

మూడవపేజీ తరువాయి..

చేసేందుకు డెమోక్రట్లు అనేకసార్లు సెనెట్‌లో ఓటింగ్ నిర్వహించారు. అయితే, వారి తీర్మానాలకు తగినంత ఓటింగ్ లభించలేదు. డెమోక్రటిక్ సెనెటర్ టిమ్ కెయిన్ తాజాగా మరోసారి సెనెట్ ముందుకు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. యుద్ధ ప్రకటన, సైనిక చర్యకు కాంగ్రెస్ నుంచి స్పష్టమైన ఆమోదం లభిస్తే తప్ప.. ఇరాన్ లోపల లేదా దానికి వ్యతిరేకంగా జరిగే ఘర్షణల్లో యూఎస్ దళాలు పాల్గొనకూడదని అందులో తెలిపారు. దీనికి 50 మంది అనుకూలంగా.. 47 మంది వ్యతిరేకంగా ఓట్లు వేశారు. ఈ తీర్మానం ఆమోదంలో నలుగురు రిపబ్లికన్ సభ్యులు కూడా మద్దతుగా ఓటు వేయడం గమనార్హం. కాగా.. ఈ బిల్లు ఆమోదానికి సంబంధించి త్వరలో తుది ఓటింగ్ జరగనుంది. ఇది చట్టంగా మారితే.. కాంగ్రెస్ అధికారికంగా సైనిక దాడి కొనసాగించడానికి అనుమతి ఇచ్చేవరకు ట్రంప్ ఇరాన్‌పై ఎలాంటి దాడులకు దిగకూడదు. ఓటింగ్ సందర్భంగా డెమోక్రటిక్ సెనెట్ చక్ షుమర్ మాట్లాడుతూ.. యుద్ధానికి సంబంధించిన నిర్ణయాలపై కాంగ్రెస్ తిరిగి పర్యవేక్షణ చేపట్టాలన్నారు. 'ఈ అధ్యక్షుడు నిండుగా తూటాలున్న తుపాకీతో ఆడుకుంటున్న చిన్నపిల్లాడిలా ఉన్నాడు' అని వ్యాఖ్యానించారు. అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చలు కొనసాగుతోన్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తం కావాలి

మూడవపేజీ తరువాయి..

వహించాలని సీఎం ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు జిల్లా ఆసుపత్రుల వరకువైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగాఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే తగిన వైద్య సహాయం అందించాలని సీఎం ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం ప్రయాణాలు చేయకుండా ఉండాలని సీఎం సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశానిర్దేశర చేయాలని రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శి రామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

మూడవపేజీ తరువాయి..

విద్యారంగంలో పెట్టుబ డులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల



భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

# ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతుల ఆందోళన

## సకాలంలో కొనుగోళ్ల లేక రోజుకోచోట ధర్నాలు

ఆదిలాబాద్,మే20(సాక్ష్యం): గతకొన్నిరోజులులగా జొన్న రైతులు ఆందోళన చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. తాజాగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో జొన్న పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జొన్న కొనుగోలు చేసి వారం గడిచినా కూడా లోడింగ్ చేయకపోవడంతో వర్షానికి మొక్కజొన్న సంచులు తడిసిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. జొన్న పంట ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. తడిసిన ధాన్యాన్ని కూడా ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతులను వరుస కష్టాలు వెంటాడుతూనే ఉ న్నాయి. యాసంగిలో పండిన జొన్నల కొ నుగోళ్లను ప్రభుత్వం ఆలస్యంగా చేపట్టింది. దీంతో పక్షం రోజులుగా అమ్ముకునేందుకు అవకాశం లేకుండా పోయింది. పొ లాల్లోనే జొన్నలను నిల్వచేసి రాత్రి, పగ లు కాపల ఉంటున్నారు. అదిలాబాద్ మార్కెట్ యార్డులో కొనుగోళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించిన ఐదు రోజులవరకు కొనుగోళ్లు చేపట్టలేదు. దీంతో వర్షానికి పంట తడిసింది. ఆదిలాబాద్ జిల్లాలో 45 డిగ్రీల ఉ ష్ణోగ్రతలున మోదవుతుండగా ఎండలు మండిపోతున్నాయి. షెడ్యూల్ ప్రకారం పంటను సేకరిస్తామని ప్రకటించిన అధికారులు కొనుగోళ్లను తరచూ వాయిదా వేస్తున్నారు. వా యిదా అనంతరం ఈ నెల 14న కొనుగోళ్లను



ప్రారంభించిన పీఏసీఎస్ సిబ్బంది ఐదు రోజులపాటు కొనుగోలు చేసి తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మార్కెట్ యార్డులో పంట నిల్వలు పేరుకపోవడంతో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తిరిగి కొనుగోళ్లను ఎప్పుడు ప్రారంభిస్తామని విషయం చెప్పకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో రైతుల వద్ద సేకరించిన జొన్న పంటను గోదాముల్లోకి తరలించడంలో జాప్యం జరుగుతున్నది. జొన్నల కొనుగోళ్లపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అమ్మకాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లో వేల క్వింటాళ్ల జొన్నలను కాంటా వేసి సంచుల్లో నింపిన లారీలు, హమాలీల కొరత కారణంగా గోదాముల్లోకి తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. రైతుల పంటను కాంటా చేసిన పీఏసీఎస్ సిబ్బంది వారికి కొనుగోళ్ల పత్రాలు ఇవ్వడం లేదు. సంచుల్లో నింపిన జొన్నలు లారీల్లో లోడ్ చేసిన తర్వాత వివరాల పత్రాలు ఇస్తామని అప్పటి వరకు ఉండాలని సూచిస్తున్నారు. దీంతో రైతులు వారం రోజులుగా మార్కెట్ యార్డులోని సంచుల వద్ద రాత్రి, పగలు కాపలా ఉ ంటున్నారు. రోజుకు ఎనిమిది లారీలు వస్తున్నాయని ఐదు వేల సంచులు మాత్రమే రవాణా చేస్తున్నారని రైతులు తెలిపారు. రెండు రోజులుగా మబ్బులతో కూడిన వాతావరణం ఉండడంతో ఎప్పుడు వర్షం పడుతుందో, పంట తడిసిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

IN THE COURT OF
HOR'BLE
III JUNIOR CIVIL JUDGE
CITY CIVIL COURT
AT : HYDERABAD.
O.S.N.O 1165 OF 2026
Between:
**Shobha Devi**
.... **Plaintiff**
**The Tahsildar Nampally Mandal**
**& All Concerned**
... **Defendant**
**To,**
**The All Concerned**
Whereas the above named plaintiffs have filed above declaration suit against you. You are hereby summoned to appear in this court in person or by a pleader on **09-06-2026 at 10.30 'O' clock,** falling which the matter will be heard and determined in your absence as exparte.
(BY ORDER OF THE COURT)
**B. MALLIKARJUN REDDY**
**Advocate**
# Plot No. 28,
Laxmi Nagar Colony,
Gudimalkapur X Road,
Mehdipatnam,
Hyderabad-500028.
Mobile : 9948784111

**IN THE COURT OF 25th ADDL. CHIEF JUDGE-CUM-MACT, CITY CIVIL COURTS,**
**At: Chatta Bazar, Hyderabad.**
**MVOP No. 1293 of 2025**
**BETWEEN:**
**Arshad Mohd,**
... **Petitioner/s.**
**AND:**
**MM Enterprises,**
**& Another.**
... **Respondent/s.**
To,
**MM Enterprises, Rep.By: Majid Mohammed,** Age: Major, Occ: Business, R/o.7-4-70, Malgi-2, Railway Track Street, Gaganpahad, Ranga Reddy.
Take this Notice that the petitioner herein has filed the above M.V.O.P. against you and another respondent by caliming compensation before the above mentioned Court. Hence the above M.V.O.P. is posted for your appearance and counter. If you fail to appear before the above mentioned Court on **10-06-2026** by 10.30 a.m., the matter will be decided in your absence.
(By Order of the Court)
At Chatta Bazar, Hyderabad.
Date : 08-05-2026.
**Putta Thirupathi Reddy (AP/52/1996), ADVOCATE**
Flat No. 1, Ravi Residency Apartment, H.No: 13-4-48/F/1,
Opp: Central Bank of India,
left side to Rajadhani Theatre,
Vikas Nagar, Dilsukh Nagar,
Hyderabad (Town & Dist.)
**Telangana (State), PIN: 500060.**
**Phone: 9440687160.**

**బహిరంగ ప్రకటన**
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమేమనగా నా క్లయింటు **శ్రీమతి జి. భాగ్య లక్ష్మి,** భర్త జి. శ్రీనివాస్ వారు **శ్రీమతి బండారు శ్రీదేవి** భర్త శ్రీ బండారు మన్మధ రెడ్డి ల నుండి క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు చేయుటకు ఉద్దేశించి వ్యాపారా లావాదేవీలను పూర్తి చేసిన తరువాత సదరు షెడ్యూల్ ఆస్తిని బ్యాంకులు/ఆర్థిక సంస్థలకు తనఖా పెట్టి రుణ సదుపాయము పొందుటకు ఉద్దేశించినారు. కావున ఒక వేళ ఏవరైన వ్యక్తి/లు లకు సదరు ఆస్తిపై ఏవైన అభ్యంతరములు/క్లయిము/ప్రయోజనము/వివాదములున్నచో ఈ ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోగా క్రింది సంతకముదారుకు తెలియజేయవలసిందిగా కోరడమైనది, విఫలమైనచో ఎటువంటి తదుపరి క్లయిములు/అభ్యంతరములను అనుమతించ బడవు మరియు నా క్లయింట్ సదరు బ్యాంకులు/ఆర్థిక సంస్థల పేరున షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుటకు ముందుకు సాగెదరు మరియు లావాదేవీలు పూర్తి చేయుదురు.
**ఆస్తి యొక్క షెడ్యూల్**
రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి, ఉప జిల్లా హయత్‌నగర్ అధికార పరిధి క్రింద, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ క్రింద రంగారెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మం॥, కుంట్లూర్ గ్రా॥లోని జయ ప్రకాష్ నగర్ కాలనీ వద్ద మున్సిపల్ డోర్ నెం. 10-213 (పిటిఐ నెం. 1176010220)తో గల ఆరవణములో మొత్తం 100 చ॥గ॥ల విస్తీర్ణము గల ఖాళీ భూమిలో 545 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఆర్.సి.సి. రూఫింగ్ కలిగి గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మించిన నివాస గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఇంటి నెం. 10-214, **దక్షిణం:** ఇంటి నెం. 10-212, **తూర్పు:** రోడ్డు, **పడమర:** ఇంటి నెం. 10-260 .
**పి. సంతోష్ కుమార్, న్యాయవాది**
నెం. 1-8-506/2/ఏ/1, అద్నాన్ ఛాంబర్స్, ప్రకాష్‌నగర్, బేగంపేట, సికింద్రాబాద్-500016.
**సెల్: 9440067560**

**IN THE COURT OF 25th ADDL. CHIEF JUDGE-CUM-MACT, CITY CIVIL COURTS,**
**At: Chatta Bazar, Hyderabad.**
**MVOP No. 1206 of 2025**
**BETWEEN:**
**Suresh Goud Burra,**
... **Petitioner/s.**
**AND:**
**Nazla Begum,**
**& Another.**
... **Respondent/s.**
To,
**Nazla Begum, W/o: Mohammad,** Age: Major, Occ: Business, R/o. 9-4-4/D/1/A/4, NSF Colony, Tolichowki, Hyderabad.
Take this Notice that the petitioner herein has filed the above M.V.O.P. against you and another respondent by calming compensation before the above mentioned Court. Hence the above M.V.O.P. is posted for your appearance and counter. If you fail to appear before the above mentioned Court on **24-06-2026** by 10.30 a.m., the matter will be decided in your absence.
(By Order of the Court)
At Chatta Bazar, Hyderabad.
Date : 08-05-2026.
**Putta Thirupathi Reddy (AP/52/1996), ADVOCATE**
Flat No. 1, Ravi Residency Apartment, H.No: 13-4-48/F/1,
Opp: Central Bank of India,
left side to Rajadhani Theatre,
Vikas Nagar, Dilsukh Nagar,
Hyderabad (Town & Dist.)
**Telangana (State), PIN: 500060.**
**Phone: 9440687160.**

## శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

హైదరాబాద్,మే20(సాక్ష్యం): శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైగ్రేడ్ గంజాయి భారీగా పట్టుపడింది. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద గంజాయిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) అధికారులు గుర్తించారు. నిందితులు విమానం దిగిన వెంటనే డీఆర్ఐ అధికారులకు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని నిలువరించి లగేజీ తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. నిందితులు అత్యంత చాకచక్యంగా వాటర్ బాటిల్స్, స్నాక్ టిన్స్, ఫుడ్ బాక్సుల్లో హైగ్రేడ్ గంజాయిని ప్యాక్ చేసి స్మగ్లింగ్‌కు ప్రయత్నించారు. మొత్తం 8.705 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ.3.05 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన డీఆర్ఐ అధికారులు.. ఇద్దరు నిందితులను ఎన్‌డీపీఎస్ చట్టం కింద అరెస్ట్ చేశారు. ఈ స్మగ్లింగ్ వెనుక ఉన్న డ్రగ్స్ నెట్‌వర్క్, ఇతర సంబంధాలపైనా మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఇటీవల గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు, బంగారం వంటి విలువైన వస్తువులు తరలిస్తూ స్మగ్లర్లు భారీగా పట్టుపడుతున్నారు.

## ప్రవాసుల సంక్షేమానికి ప్రత్యేక కృషి

**తెలంగాణ ఎన్నారై సలహా కమిటీతో మంత్రి కొండపల్లి**

అమరావతి,మే20(సాక్ష్యం): ప్రవాసాంధ్రుల సంక్షేమం, సమస్యల పరిష్కరానికి ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. బుధవారంఏపీ ఎన్ఆర్టీ భవన్‌లో మంత్రి కొండపల్లితో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై సలహా కమిటీ సమావేశమైంది. ఏపీలో అమలవుతున్న ఉత్తమ ఎన్నారై పద్ధతులు, సంక్షేమ కార్యక్రమాల అధ్యయనం కోసం ఏపీలో తెలంగాణ కమిటీ పర్యటిస్తోంది. గల్ఫ్ వలసదారులు, విదేశీ కార్మికుల సంక్షేమంపై ఏపీలో అమలవుతున్న పద్ధతులపై తెలంగాణ కమిటీ అధ్యయనం చేస్తోంది. క్షేత్రస్థాయిలో ప్రవాసాంధ్రులకు ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సేవలు, అత్యవసర సహాయక చర్యలను తెలంగాణ బృందం పరిశీలించింది. విదేశాల్లో ఇబ్బందులు పడుతున్న వలస కార్మికుల సమస్యలు, నకిలీ ఏజెంట్లపై ఏపీ పోలీస్ ఎన్నారై సెల్ తీసుకుంటున్న చట్టపరమైన చర్యలపై చర్చించారు. గల్ఫ్ వలసదారుల భద్రత, బీమా సౌకర్యాలు, స్వదేశానికి తిరిగి వచ్చిన వారి కోసం అమలు చేస్తున్న పునరావాస పథకాలపై అధికారులను అడిగి తెలంగాణ సభ్యులు తెలుసుకున్నారు. ఏపీఎన్ఆర్టీ విధానాలపై అక్కడి ప్రభుత్వానికి తెలంగాణ ఎన్నారై సలహా కమిటీ సభ్యులు ఓ నివేదిక ఇవ్వనున్నారు. మంత్రి కొండపల్లితో జరిపిన చర్చల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ బీఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకుల భూపతి రెడ్డి పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలలో భానుడి భగభగలు

### పిడుగురాళ్లలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత
### నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
### రానున్న నాలుగు రోజుల్లో మరింత తీవ్రం

హైదరాబాద్,మే20(సాక్ష్యం): తెలుగు రాష్ట్రాల్లో భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు



నమోదవుతున్నాయి. అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లోని పిడుగురాళ్లలో 47.6 డిగ్రీలు, తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా, ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలోని హన్మకొండలో 46.4, జగిత్యాలలో 46.3, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో కృష్ణా జిల్లాలోని కంకిపాడు, మార్కాపురంలోని నందనమారెళ్ల, 46.1 డిగ్రీలు, తణుకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

# రాయలసీమలో తొలి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్

### 11 నెలల రికార్డు టైమ్‌లో పూర్తి చేసిన ఎస్ఎఇఎల్
### త్వరగా పూర్తి చేయడంపై చంద్రబాబు ఎక్స్ వేదికగా ప్రశంసలు

అమరావతి,మే20: ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా ఏపీ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024' కింద తొలి భారీ ప్రాజెక్టు ఇప్పుడు పూర్తి అయ్యింది. రాయలసీమలో ఎస్ఎఇఎల్ సంస్థ ఏర్పాటు చేసిన 600 మెగావాట్ల సౌర



విద్యుత్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. రికార్డు స్థాయిలో కేవలం 11 నెలల్లోనే నిర్మాణం పూర్తి చేసుకుని.. ఈ నెల 22న ప్రారంభం కానుంది. కాగా, ఈ ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మక విజయంగా నిలిచింది. ఈ ప్రాజెక్టుపై స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని సీఎం చంద్రబాబు అన్నారు. రూ.3 వేల కోట్ల పెట్టుబడితో నిర్మించి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు రాష్ట్రంలో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, ప్రభుత్వ వేగవంతమైన నిర్ణయ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఆంధప్రదేశ్‌ను భారతదేశ స్వచ్ఛ ఇంధన రాజధానిగా నిలబెట్టడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు నిర్మాణం పూర్తి కావడంపై మంత్రి లోకేశ్ స్పందించారు. రూ.3 వేల కోట్ల పెట్టుబడి, 600 మెగావాట్ల సామర్థ్యంతో రికార్డు స్థాయిలో ప్రాజెక్టు నిర్మించినట్లు మంత్రి తెలిపారు. కేవలం 11 నెలల్లో పూర్తి చేసినట్లు చెప్పుకొచ్చారు. ఈ భారీ సౌర విద్యుత్ ప్రాజెక్టు మే 22న రాయలసీమలో ప్రారంభం కానుందన్నారు. 'ఆంధప్రదేశ్‌లో మేము కేవలం ప్రాజెక్టులకు శంకుస్థాపనలు మాత్రమే చేయము, రికార్డులనూ బద్దలు కొడతాం' అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కాగా, రాయలసీమలో ఏర్పాటు చేసిన ఈ మెగా సోలార్ ప్రాజెక్టుతో భారీ స్థాయిలో గ్రీన్ పవర్ ఉత్పత్తి జరగనుంది. దీంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భావిస్తున్నారు.

**CHANGE OF NAME**
I, **POUTUMACHI SUNEETHA, W/o. POUTUMACHI LALITH RAJ,** corrected to my surname and name as **POTHUMANCHI SUNEETHA, W/o. POTHUMANCHI LALITH RAJU**, Address: 18-3-463/1/24, Shivaji Nagar, Rajannabowli, Aliyabad, Falaknama, Hyderabad-500053.

**CHANGE OF NAME**
I, **POUTUMACHI LALITH RAJ,** corrected to my name and surname as **POTHUMANCHI LALITH RAJU**, Address: 18-3-463/1/24, Shivaji Nagar, Rajannabowli, Aliyabad, Falaknama, Hyderabad-500053.

**బహిరంగ ప్రకటన**
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా అథారిటీ **(SEIAA)** ద్వారా గుర్తింపు సంఖ్యగల **EIA** నోటిఫికేషన్ ద్వారా శ్రీ సి. వెంకట్ రెడ్డికి పర్యావరణ అనుమతి మంజూరు చేయబడినట్లు తెలియ జేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం, నామాపూర్ గ్రామం, సర్వే నెం. 410లో గల 4.50 హెక్టార్ల విస్తీర్ణంలోని క్వార్ట్స్ మరియు ఫెల్ట్‌స్పార్ క్వారీ కొరకు **EC26C0000TG5602548N** సదరు **EC** కాపీ **http://parivesh.nic.in** లో అందుబాటులో ఉంది.
సం/- శ్రీ సి. వెంకట్ రెడ్డి

## పేదలకు ఉచిత వైద్యం అందించాల్సిందే

### ప్రభుత్వ రాయితీ పొందిన ఆస్పత్రులకు సుప్రీం హెచ్చరిక

న్యూఢిల్లీ,మే20(సాక్ష్యం): సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ భూములను రాయితీ ధరలకు పొందిన ప్రైవేట్ ఆస్పత్రులు ఆర్థికంగా బలహీన వర్గాలకు తప్పనిసరిగా ఉచిత వైద్య సేవలు అందించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వానికి ప్రామాణిక కార్యాచరణ విధానం రూపొందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇచా రోగులకు ఉచిత చికిత్స అమలు విషయంలో కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో



కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ 51 ఆస్పత్రుల్లో కేవలం నాలుగు ఆస్పత్రులే నిబంధనలు పాటిస్తున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రైవేట్ ఆస్పత్రులు తమ ఇన్‌పేషెంట్ విభాగంలో 10 శాతం, అవుట్‌పేషెంట్ విభాగంలో (క్షఖఆ) 25 శాతం వరకు ఉచిత చికిత్స అందించడం తప్పనిసరని మరోసారి స్పష్టం చేసింది. 2018లో ఇచ్చిన తీర్పును సమర్థవంతంగా అమలు చేయడానికి స్పష్టమైన ఞాక్షఖ రూపొందించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. న్యాయస్థానం తీర్పును ఉల్లంఘించినట్లు తేలిన 51 ఆస్పత్రుల్లో మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వేంకటేశ్వర, మూల్ చంద్ హాస్పిటల్స్ ఉన్నాయి. కోర్టు ఆదేశాలను ఉ ల్లంఘించినట్లు తేలిన ఆస్పత్రులపై గతంలో ధిక్కరణ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడైంది. ఈ అంశంపై ఢిల్లీ ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మే 23వ తేదీన ఢిల్లీ సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. 'యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ మూల్‌చంద్ ఖైరతీ రామ్ ట్రస్ట్' కేసులో జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.

**ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్**
**CIN: L15432TG1990PLC032731**
**నమోదిత కార్యాలయ చిరునామా: "ఆకాశ గంగ", ప్లాట్ నెం. 144, 4వ అంతస్తు, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా.**
**బోర్డు సమావేశపు ప్రకటన**
సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 47కు అనుగుణంగా, ఈ క్రింది విధంగా తెలియజేయడమైనది. కంపెనీ డైరెక్టర్ల మండలి సమావేశం, శనివారం, 30 మే, 2026న మ. 02:00 గంటలకు, ఇండియా, తెలంగాణ, హైదరాబాద్-500073, శ్రీనగర్ కాలనీ, ప్లాట్ నెం. 144, 4వ అంతస్తు, "ఆకాష్ గంగ" వద్ద గల కంపెనీ నమోదిత కార్యాలయంలో నిర్వహించబడుతుంది. ఈ సమావేశంలో, ఇతర అంశాలతో పాటు, 31 మార్చి, 2026తో ముగిసిన 4వ త్రైమాసికం మరియు సంవత్సరానికి సంబంధించిన కంపెనీ ఆడిట్ చేసిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాలను, వాటిపై చట్టబద్ధమైన ఆడిటర్ల నివేదికతో సహా, పరిశీలించి ఆమోదించడం జరుగుతుంది.
సదరు నోటీసు కంపెనీల వెబ్‌సైట్ http://www.prudentialsugar.com లోనూ, అలాగే BSE Limited (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛ్సేంజ్ లిమిటెడ్ (www.nseindia.com) స్టాక్ ఎక్ఛ్సేంజ్ వెబ్‌సైట్‌లలోనూ అందుబాటులో ఉంది.
**ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్ తరఫున**
ప్రదేశం: హైదరాబాద్ సం/- వినోద్ కుమార్ బైద్
తేది: 20.05.2026 డైరెక్టర్

**క్లిక్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లిమిటెడ్ (Clix)**
**రిజిష్టర్డ్ కార్యాలయం: W2/14, మొదటి అంతస్తు, వెస్ట్ పటేల్ నగర్, ఢిల్లీ, 110008**
స్వాధీనం నోటీసు
(అనుబంధం IV) రూల్ 8(3)
అయితే క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లి.(Clix) యొక్క అధీకృత అధికారిగా, కంపెనీల చట్టం, 1956 కింద సక్రమంగా స్థాపించబడి నమోదు చేయబడిన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ, W2/14, మొదటి అంతస్తు, వెస్ట్ పటేల్ నగర్, ఢిల్లీ, 110008 వద్ద రిజిస్టర్డ్ కార్యాలయాన్ని కలిగి ఉన్నారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) (ఇకపై "చట్టం"గా సూచిస్తారు) నిబంధనల ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని నియమం 3తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కింది రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత/హామీదారుడు పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన రూల్ 8 ప్రకారం క్రింద పేర్కొన్న తేదీతో అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు "క్లిక్స్" మరియు దానిపై వడ్డీ ఇతర ఛార్జీలకు లోబడి ఉంటాయి. సెక్యూర్డ్ ఆస్తిని రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత శ్రద్ధ వహించాలని కోరుతున్నాము.
**రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు & చిరునామా: 1. వేధ శ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రాతినిధ్యం వహిస్తున్న దుంపటి వెంకటయ్య, 2.దుంపటి వెంకటయ్య తండ్రి దుంపటి యెల్లవ్వ, 3. గర్గుల సరిత భర్త దుంపటి వెంకటయ్య, 4. ఎల్లవ్వ దుంపటి భర్త దుంపటి ఎల్లయ్య, 6. భూంపల్లి హేమంత్ తండ్రి బీరేష్ భూంపల్లి. అందరూ** : ఇం.నం. 12-3-107/2, ఖాదర్‌పుర, సిద్దిపేట, మెదక్ 502103 **5. సిద్దాల సాయి దివ్య D/O మల్లేశం సిద్దాల,** ఇం.నం. 16-10-1404, శివనగర్, పద్మావతి ఫర్నీచర్ దగ్గర, వరంగల్, 506002, **క్ర.సం. 1 ఇక్కడ కూడా:** ఇ.నం. 5-125, ద్వారకానగర్, మంగళగిరి గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522503, **అందరి చిరునామా:** సర్వే నం. 156/ఎ, కొండపాక రెవెన్యూ గ్రామం, కొండపాక గ్రామపంచాయతీ మరియు మండలం సిద్దిపేట జిల్లా 502 103
**డిమాండ్ నోటీసు తేదీ:** 13.02.2026, **స్వాధీనత తేదీ:** 19.05.2026
**డిమాండ్ నోటీసు ప్రకారం అమౌంట్** : 11.02.2026 నాటికి రూ. 2,44,27,611.8/-
**తనఖా ఆస్తులు: ఆస్తి నం. 1 (సేల్ డీడ్ నం. 4276/2010) -** సిద్దిపేట (రూరల్) సబ్ రిజిస్ట్రార్ హెడ్ క్వార్టర్స్ నర్సాపూర్, సంగారెడ్డి వద్ద మెదక్ జిల్లా రిజిస్ట్రార్ పరిధిలోని కొండపాక మండలం, కొండపాక గ్రామ పంచాయితీ, కొండపాక రెవెన్యూ గ్రామంలో గల సర్వే నంబర్ 156/A లోని విస్తీర్ణం ఎక. 1-27 గుంటల (మొత్తం 6-00 ఎకరాలలో) కలిగిన ఇల్లు నంబర్ 156/A మరియు సరిహద్దుగా: ఉత్తరం: వేద ఇంటర్ మరియు 30 అడుగుల రోడ్డు, దక్షిణం: సర్వే నంబర్ 151, తూర్పు: డి. ఎల్లవ్వ గారి భూమి, పడమర: సి.ఎం.ఆర్ డెవలపర్స్. **ఆస్తి నం. 2 (సేల్ డీడ్ నం. 9867/2016)** సిద్దిపేట (రూరల్) సబ్ రిజిస్ట్రార్ హెడ్ క్వార్టర్స్ నర్సాపూర్, సంగారెడ్డి వద్ద మెదక్ జిల్లా రిజిస్ట్రార్ పరిధిలోని కొండపాక మండలం, కొండపాక గ్రామ పంచాయితీ, కొండపాక రెవెన్యూ గ్రామంలో గల సర్వే నంబర్ 156/A లోని ఎక. 2-00 గుంటల ( మొత్తం 6-00 ఎకరాలలో) విస్తీర్ణం కలిగిన ఇల్లు నంబర్ 156/A. సరిహద్దుగా: ఉత్తరం: రోడ్డు (కొండపాక వెళ్లే దారి) దక్షిణం: సర్వే నంబర్ 157లోని ఇతరుల భూమి, తూర్పు: వేదశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ భూమి, పడమర: ఎన్. యాదయ్య గారి భూమి
**తేది: 19.05.2026, ప్రదేశం: తెలంగాణ** **అధీకృత అధికారి, క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లిమిటెడ్**

# కాంగ్రెస్ పార్టీని హెచ్చరించిన బిజెపి ముఖ్య అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్

- ప్రధానమంత్రిని అవమానిస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్తూనే ఉన్నారు
- ప్రతిపక్ష నాయకుడి ఓదాను మరిచి రాహుల్ గాంధీ మాట్లాడుతున్న తీరుపై ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు



**హైదరాబాద్, (సాక్ష్యం)మే 20:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీని పదే పదే దుర్భాషలాడటం, అవమానించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింద నీతెలంగాణ బిజెపి చీఫ్ స్పోక్స్‌పర్సన్ ఢ మీడియా ఇన్‌ఛార్జ్ ఎన్.వి. సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీ జీని (+ఖుంఝుతీ) నమ్మక ద్రోహి, దేశద్రోహి అని సంబోధిస్తూ చేసిన తాజా అవమానకరమైన వ్యాఖ్య తీవ్రంగా ఖండిస్తున్నాను. బాధ్యతారాహిత్యమైనది మరియు సిగ్గుచేటు. పేద మరియు సాధారణ ఓబీసీ (ాదీజ) నేపథ్యం నుంచి వచ్చిన ఒక వ్యక్తి తన కష్టం, అంకితభావం, ప్రజా సేవ ద్వారా ఎదిగి రికార్డు స్థాయిలో వరుసగా మూడోసారి దేశ ప్రధాని కావడాన్ని కాంగ్రెస్ ప్రథమ కుటుంబం (గాంధీ కుటుంబం) ఏనాటికీ జీర్ణించుకోలేదన్న వారి మనస్తత్వానికి ఈ వ్యాఖ్య ప్రత్యక్ష నిదర్శనం. ఈనాటి ఈ దూషణ కొత్తేమీ కాదు. ఇన్నేళ్లలో కాంగ్రెస్ నాయకులు నరేంద్ర మోదీ జీని 90 సార్లకు పైగా అవమానించారు --- గుజరాత్‌లో ఆయన్ని "మౌత్ కా సౌదాగర్" అని పిలవడం దగ్గరి నుంచి పదే పదే అత్యంత అసభ్యకరమైన, అభ్యంతరకరమైన భాషను ఉపయోగించడం వరకు వారి తీరు మారలేదు. రాహుల్ గాంధీ చేసిన అసభ్యకరమైన, అభ్యంతరకరమైన మరియు సిగ్గుమాలిన వ్యాఖ్యను ఎంత ఖండించినా తక్కువే. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీలు తమ దురదృష్టకరమైన మరియు బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలకు భారీ రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదు. 99 ఎన్నికల్లో ఎదురైన వరుస పరాజయాల వల్ల తలెత్తిన నిరాశ, నిస్పృహలు ఇప్పుడు రాహుల్ గాంధీ మాటల్లో, ప్రవర్తనలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజలచే పదేపదే తిరస్కరించబడిన పార్టీకి ఎలాంటి దార్శనికత, ఎజెండా, నిర్మాణాత్మక రాజకీయాలు లేకపోవడంతోనే ఇప్పుడు ఇలా వ్యక్తిగత దూషణలకు దిగుతోంది. రాహుల్ గాంధీ ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి: నక్సలిజాన్ని అంతం చేయడం దేశద్రోహమా?..దేశ సరిహద్దులను భద్రపరచడం, భారత భూభాగాన్ని రక్షించడం దేశద్రోహమా...?ప్రపంచవ్యాప్తంగా భారత త్రివర్ణ పతాక గౌరవ ప్రతిష్ఠలను ఇనుమడింపజేయడం దేశద్రోహమా..?పేదలు, రైతులు, యువత, మహిళలు, అణగారిన వర్గాల కోసం పనిచేయడం దేశద్రోహమా?గత 12 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్రామాలు, పేదలు, రైతులు, కార్మికులు, పీడిత మరియు అణగారిన వర్గాల సంక్షేమం కోసం చారిత్రాత్మక కార్యక్రమాలను చేపట్టారు. అందుకే 140 కోట్ల మంది భారతీయులు ఆయన నాయకత్వంపై తమ విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఉంచుతూనే ఉన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీలు కలిసినరేంద్ర మోదీ నీ అవమానించిన ప్రతిసారీ, దేశ ప్రజలు ప్రధానిపై మరింతగా ఆశీస్సులు కురిపిస్తూ, తమ పూర్తి మద్దతును అందిస్తూ, ఆయన విజయాన్ని ఖాయం చేస్తూ బలమైన ప్రజాస్వామ్యబద్ధమైన సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అహంకారాన్ని, అధికార దాహాన్ని, దూషణ రాజకీయాలను భారత ప్రజలు పదేపదే తిరస్కరించారు. కాంగ్రెస్ ప్రధాని మోదీ జీని ఎంతగా దూషిస్తే, ఆయనకు ప్రజల మద్దతు అంతగా పెరుగుతుంది. ప్రజలచేత ఎన్నికైన భారత ప్రధానమంత్రిని అవమానించినందుకు, 140 కోట్ల మంది భారతీయుల మనోభావాలను దెబ్బతీసినందుకు గాను రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ తక్షణమే జాతికి క్షమాపణలు చెప్పాలి.

## టీవైజేఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్‌కు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సన్మానం




**సికింద్రాబాద్, మే 20:** తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీవైజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన ప్రముఖ జర్నలిస్టు షేక్ మహబూబ్‌ను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలాంటి వారని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. టీవైజేఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన షేక్ మహబూబ్ జర్నలిస్టుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి సమర్థవంతంగా కృషి చేస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. షేక్ మహబూబ్ మాట్లాడుతూ, టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కట్టుబడి పనిచేస్తానన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తానని తెలిపారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన డా. జితేందర్ రావు తనుగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ షకీల్ (లడ్డూ), జీవన్, జర్నలిస్టులు మహేందర్, సంతోష్‌తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. షేక్ మహబూబ్ నాయకత్వంలో టీవైజేఎఫ్ మరింత బలోపేతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వరంగల్ మిల్స్ కాలనీలో రూ. 2 లక్షల అక్రమ మద్యం ధ్వంసం




**వరంగల్ 20 మే (సాక్ష్యం)** వరంగల్ మిల్స్ కాలనీ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన రూ. 2 లక్షల విలువైన మద్యాన్ని ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు పోలీసులు ధ్వంసం చేశారు. మిల్స్ కాలనీ పోలీసులు సోదాల్లో స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యాన్ని జేసీబీ సహాయంతో ధ్వంసం చేశారు. అక్రమ మద్యం రవాణా, నిల్వపై ఉక్కుపాదం మోపుతామని, ఎక్కడైనా ఇలాంటి చర్యలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ రమేష్ హెచ్చరించారు.

## ట్రాక్టర్‌ను డీ కొన్న బైక్: ముగ్గురు మృతి









**తొర్రూర్ డివిజన్ మే 20 (సాక్ష్యం న్యూస్ ):** తొర్రూర్ మండలంలోని వెలికట్ట గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇద్దరి యువకులు అక్కడికక్కడే ప్రాణాలు వదలగా మరో యువకుడు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్లగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెలికట్ట శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం పాలయ్యారు. దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామానికి చెందిన అల్లి సంపత్(25), లింగమల్ల సతీష్(28), పొట్టకర్ల వంశీ(22) అనే యువకులు ద్విచక్ర వాహనంపై వరంగల్ వైపు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. వెలికట్ట సమీపంలో ముందు వెళ్తున్న ధాన్యం లోడ్ ట్రాక్టర్ను వెనుక నుంచి వీరు బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. తీవ్ర గాయాల పాలైన మరో యువకుడ్ని హాస్పటల్ తరలిస్తుండగా మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి యువకుల డెడ్ బాడీలను పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్ కు తరలించారు. దీంతో బొడ్లాడ గ్రామంలో ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోవడంతో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

## రైస్ మిల్లుల వద్ద దిగుమతిని వేగవంతం చేయాలి

- అదనపు లారీలను ఐకెపి సెంటర్లకు పంపించాలి
- సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్‌కి వినతిపత్రం




**పాలకుర్తి,మే20 (సాక్ష్యం):** రైస్ మిల్లుల వద్ద దిగుమతిని వేగవంతం చేసి అదనపు లారీలను ఐకెపి సెంటర్లకు పంపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కమిటీ సభ్యులు సోమసత్యం కోరారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం స్థానిక తహసిల్దార్ ఎస్ సరస్వతికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లారీల కొరత బాగా ఉందని ఐకెపి సెంటర్లలో సరిగ్గా లారీలు రావడం లేదని రైతులు ఇబ్బంది పడుతున్నారని. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇప్పుడు వచ్చే లారీల కంటే అదనపు లారీలను కేటాయించి ధాన్యం త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లు తరుగు పేరుట బస్తాకు సుమారుగా రెండు నుంచి మూడు కిలోల వరకు ధాన్యాన్ని దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. లారీలు అందుబాటులో లేకపోవడంతో కాంట అయిన బస్తాలు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద ఉంటున్నాయని తెలిపారు. గత నెల రోజులుగా రైతులు వ్యవసాయ పనులు పక్కన పెట్టి కొనుగోలు కేంద్రాల చుట్టూ పడుగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడంతో రైతులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల కొమురయ్య, జిట్టబోయిన కుమార్, పి నరేష్, డీ కొమురయ్య, ఏ అనిత, జి వేణు, జి యాకయ్య, వీ రాజు, శ్రీను నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

ఆలయంలో ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలు క్షేమంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్న మంత్రి





**వరంగల్, 20 మే(సాక్ష్యం)** తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ బుధవారం వరంగల్‌లోని చారిత్రక భద్రకాళి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ ప్రధాన అర్చకులు శేషు ఆధ్వర్యంలో ఈవో, వేద పండితులు, అధికారులు, మరియు ప్రజాప్రతినిధులు పూర్ణకుంభంతో, మంగళవాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. స్వాగత మర్యాదల అనంతరం మంత్రి గర్భాలయంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె అమ్మవారిని వేడుకున్నారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు మంత్రి కొండా సురేఖకి వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను మంత్రి కి బహూకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, పలువురు ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చెన్నూరు నియోజకవర్గంలో నకిలీ పత్తి విత్తనాలపై ప్రత్యేక అవగాహన సదస్సు

- రైతులు అప్రమత్తంగా ఉండాలి
- అనధికారిక విత్తనాల కొనుగోలు, అమ్మకాలపై కఠిన చర్యలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (సాక్ష్యం)మే 20 :** చెన్నూరు నియోజకవర్గ పరిధిలో నకిలీ,అనధికారిక పత్తి విత్తనాల రవాణా, నిల్వ,అమ్మకం మరియు కొనుగోళ్లను అరికట్టేందుకు వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో కిష్టంపేట్ గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణాల నుంచే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. నకిలీ మరియు అనధికారిక విత్తనాల వాడకం వల్ల దిగుబడులు తగ్గిపోవడంతో పాటు రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశముందని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో బిల్లు తీసుకోవడం, ప్యాకెట్‌పై కంపెనీ పేరు,లాట్ నంబర్, గడువుతేదీ తదితర వివరాలను పరిశీలించడం తప్పనిసరి అని వివరించారు. అనుమానాస్పదంగా విత్తనాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సమీప వ్యవసాయ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనధికారికంగా పత్తి విత్తనాలను నిల్వ చేయడం, రవాణా చేయడం, అమ్మకం నిర్వహించడం చట్టవిరుద్ధమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,రెవెన్యూ సిబ్బంది,పోలీస్ అధికారులు,రైతులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై చీతా పంజా

- 2 చోట్ల మెరుపు దాడులు





**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ మే20:** అక్రమ ఇసుక రవాణా, మొరం ప్రమాణాలు అరికట్టేందుకు ఏర్పాటుచేసిన చీతా ఎన్ఫోర్స్మెంట్ నిత్యం తన పంజా చాటుతూనే ఉంది. బుధవారం నందిపేట్ మండలంలో నీ నాళేశ్వర్ గ్రామ వాగు నుండి అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో చీతా ఫోర్స్ టీం మెరుపు దాడి నిర్వహించింది. అక్కడ జేసీబీ సహాయంతో వాగు నుండి ఇసుకను తవ్వి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. దాడిలో ఒక జేసీబీ యంత్రంతో పాటు ఐదు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నందిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు అప్పగించారు. అలాగే నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళ్లవేద గ్రామ వాగులో అక్రమంగా ఇసుకని ట్రాక్టర్ల ద్వారా తరలిస్తు తుండగా 5 ట్రాక్టర్ లను అదుపులోకి తీసుకొని తదుపరి చర్య నిమిత్తం నవీపేట్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి అప్పగించారు. అక్రమ ఇసుక రవాణా, ప్రకృతి వనరుల దోపిడీపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు ఎక్కడైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

## పేదల సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వంపై ఒత్తిడి: పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్, మే 20 (సాక్ష్యం):** పేద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకొస్తున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. బుధవారం సితాఫలమండీలోని టీఆర్‌టీఈ క్వార్టర్స్‌లో సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని పలు మున్సిపల్ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేశామని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రయోజనం చేకూరేలా పనిచేశామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా అమలు చేసి మరింత మేలు చేయాలని డిమాండ్ చేశారు. మారేడుపల్లి మండలానికి చెందిన మొత్తం 81 మంది లబ్ధిదారులకు సుమారు రూ.81 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మారేడుపల్లి తహసీల్దార్ అస్మతుల్లా ఖాన్, మాజీ కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా క్రీడా పోటీలు



**సికింద్రాబాద్, మే 20 (సాక్ష్యం) :** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం లాలాపేటలోని ప్రొ జయశంకర్ స్టేడియంలో క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. బ్యాడ్మింటన్లో 40 మంది, వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 20 మంది క్రీడాకారులు పాల్గొని అద్భుతమైన ప్రతిభను, క్రీడా స్ఫూర్తిని కనబరిచారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమీషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి హాజరై. క్రీడా పోటీలను పర్యవేక్షించి మార్గనిర్దేశం చేశారు. క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుందనీ డీసీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన అధికారులను, కోచ్లను, క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ కోచ్ మహ్మద్ మసూద్ అలీ, వెయిట్రిఫ్టింగ్ కోచ్ హనుమంతారావు, అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అమ్మ ట్రస్టు ఆసరా

**పాలకుర్తి, మే20(సాక్ష్యం):** మండల కేంద్రానికి చెందిన నవోజు వీరాచారీ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు, కూరగాయలను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, పాల్గొని మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి, ఆసరా ఇవ్వడం జరిగింది. పెళ్లిరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందించిన దేవగిరి సౌజన్య అనిల్ శర్మకి ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు కోశాధికారి ఒగ్రె కుమారస్వామి, జీడి సమ్మయ్య మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల వద్దకు శాస్త్రవేత్తలు



**దేవరకొండ: నేరడుగోమ్ము: మే 20 (సాక్ష్యం)** నేరడుగోమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలో రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించుటకు క్షేత్రస్థాయి సమస్యల పరిశీలించుటకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని పెద్దమునిగల్ గ్రామం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త .కె .సంధ్యారాణి మాట్లాడుతూ. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడినిచ్చే రకాలు. తెగుళ్ళ. యజమాన్యం. సమగ్ర పోషక నిర్వహణ కుంటి అంశాలపై అవగాహన కల్పించారు. శ్రీమతి . జి స్వాతి. వ్యవసాయ శాస్త్రవేత్త. మాట్లాడుతూ. నాణ్యమైన పత్తి విత్తనాన్ని వడాలని పంట మార్పిడి పాటించాలని అవసరం వరకే యూరియా రసాయనాలు ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి. కే. రాజు. ఆదర్శ రైతులు. గ్రామ రైతులు పి .బాలరాజు. పంచాయతీ సెక్రెటరీ ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఫోటోతో గృహప్రవేశం
# చేసిన గందేపల్లి స్వప్న సంతోష్



**వర్ధన్నపేట డివిజన్ (అయినవోలు) మే 20,(సాక్ష్యం న్యూస్ ):** వర్ధన్నపేట నియోజకవర్గం అయినవోలు మండల కేంద్రంలో ఓ ఇందిరమ్మ గృహ లబ్ధిదారురాలు వినూత్ననంగా గృహప్రవేశం చేసింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ని గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు గందెపెల్లి స్వప్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం తో గృహప్రవేశం చేశారు. ఆమె మాట్లాడు తూ మాట్లాడుతూ గత పది సంవత్సరంలో ఎన్నిసార్లు గత ఎమ్మెల్యే చుట్టూ తిరిగిన ఎలాంటి ఫలితం లేకుండే నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంతన్న,ఎమ్మెల్యే నాగరాజు అన్న ల సహకారం తో పేద కుటుంబరాలైన నన్ను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి నా ఆత్మగౌరవం కాపాడిన ప్రభుత్వానికి ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలుఅన్నారు. నేడు నా కుటుంబం గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లు కరెంట్,రేషన్ కార్డు కింద సన్న బియ్యం, కడుపునిండా మూడు పూటలా నా కుటుంబం భోజనం చేస్తుందన్నారు. ఉండడానికి ఇల్లు నా ఇంటి చీకటిని వెలుగులతో నింపిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు జన్మజన్మల రుణపడి ఉంటామని స్వప్న సంతోషులు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాతీయ ఏకలవ్య అధ్యక్షులు రాయపురం సాంబయ్య, గ్రామ సర్పంచులు ఉపసర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు వారి బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పల్లకొండ సమ్మయ్య కుటుంబ సభ్యులను
# పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట డివిజన్ (ఐనవోలు)మే 20,(సాక్ష్యం న్యూస్ ):** ఐనవోలు మండల కేంద్రానికి చెందిన నందనం సొసైటీ డైరెక్టర్ పల్లకొండ సమయ్య ఇటీవల మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించే ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే గారి వెంట స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాని, మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎలీషా, శంకర్ రెడ్డి, బాస్కర్, మాజీ ఎంపిటిసి మధు, ప్రజా ప్రతినిధులు, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద
# బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన నిర్వహించాలి
### – మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**దేవరకొండ: మే 20 (సాక్ష్యం)** ఎల్లుండి దేవరకొండ నియోజకవర్గం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆందోళన నిర్వహించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్. పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు బుధవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ వడ్లుకొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిరసనగా కొనుగోలు కేంద్రాల వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేయాలని ఆయన కోరారు ఆరు కాలం కష్టపడి పండించిన పంట కొనేదిక్కు లేక రైతులు ఆవేదనలు పడుతున్నారు అని ఆయన అన్నారు అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కు లేకపోయారు గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదు అని అన్నారు. కెసిఆర్ ఉన్నప్పుడు వడ్ల కొనుగోలు ఎంత ఆలస్యం కాలేదు అని ఆయన గుర్తు చేశారు ప్రభుత్వ రైతుల నుండి తరువు పేరిట రెండు కేజీలు మిల్లర్లు మూడు కేజీలువడ్లు కట్ చేస్తున్నారు అన్నారు. ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోస్కుంటుందని అన్నారు. పాలన చేతకాకపోతే రేవంత్ రెడ్డి దిగిపోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఎయిర్ గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నాంపల్లి రవీందర్



**వర్ధన్నపేట డివిజన్ మే 20 (సాక్ష్యం న్యూస్ ):** ఉప సర్పంచుల హక్కుల సాధన కోసం మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యర్యంలో నూతన కమిటీ ఎన్నున్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో మండలంలోని గ్రామాల ఉప సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉప సర్పంచుల హక్కుల సాధన కోసం, గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు. గౌరవ అధ్యక్షులు: సంకినేని గంగరాజు అధ్యక్షులుగా : నాంపల్లి రవీందర్ ఉపాధ్యక్షులు: ముత్యాల దేవేందర్, భూక్య తిరుపతి ప్రధాన కార్యదర్శి: మంద రవి... కార్యదర్శి..అగర్వాల్ రాజుకోశాధికారి. రమేష్, "కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో కుల్ల రాకేష్, గొలుసుల మహేందర్, ఎస్.కె. మధార్, భూక్య భిక్షపతి, బోచ్చు యాదగిరి, చెన్ని ఎల్లయ్య, సొంటి స్రవంతి, అడుసుల స్రవంతి, కుంద సుమలత, జోగుల చంద్రమ్మ ఎన్నికైనారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నాపల్లి రవీందర్ మాట్లాడుతూ.. మండలంలోని ఉప సర్పంచులందరినీ సమన్వయం చేసుకుంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి మరియు మండల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు తోటి ఉప సర్పంచులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్ నాకాబందీలో గంజాయి పట్టివేత
### – ముగ్గురు అరెస్ట్ 2.395 కిలోల గంజాయి, కారు స్వాధీనం



**తొర్రూర్ డివిజన్ (నెల్లికుదురు)మే 20, (సాక్ష్యం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ పి, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక పోలీస్ నాకాబందీలో భాగంగా నెల్లికుదురు పోలీసులకు గంజాయి అక్రమ రవాణా కేసులో విజయం లభించింది. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 2 కిలోల 395 గ్రాముల ఎండు గంజాయి మరియు ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన నిందితులు ఏదుల రాజ్ కుమార్ గౌడ్, మాలేగోని అంజనేయులు, రామ్ గోని రాజేష్ కాగా, పరారీలో ఉన్న నిందితులు రాజ్ అలియాస్ ఖీ మరియు రాజేష్‌గా పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిందితులు ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటూ డ్రైవింగ్ మరియు ఇతర పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి గంజాయి సేవించే అలవాటు ఉండటంతో పాటు, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి వ్యాపారంలోకి దిగినట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితులు నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ నుండి మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు నంబర్ ం+–09–ు–4658లో భద్రాచలం వెళ్లి, అక్కడ మరో వ్యక్తి ద్వారా సుమారు 2.4 కిలోల ఎండు గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అందులో కొంత భాగాన్ని తమ వినియోగానికి ఉంచుకుని, మిగిలిన గంజాయిని హైదరాబాద్‌లో అధిక ధరలకు విక్రయించి లాభాలు పొందాలని యత్నించినట్లు తెలిసింది. సూర్యాపేట మార్గంలో వెళితే పోలీసులు తనిఖీలు నిర్వహించే అవకాశం ఉందని భావించి, మహబూబాబాద్ మార్గం ద్వారా హైదరాబాద్‌కు వెళ్లాలని నిందితులు నిర్ణయించుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి 9:45 గంటల సమయంలో నెల్లికుదురు మండలంలోని ఎం.కే.ఆర్ గార్డెన్స్ సమీపంలో నాకాబందీ నిర్వహిస్తున్న నెల్లికుదుర్ ఎస్ఐ సీహెచ్. రమేష్ బాబు మరియు సిబ్బంది అనుమానాస్పదంగా వెళ్తున్న కారును ఆపి తనిఖీ చేయగా, డిక్కీలో దాచిన గంజాయి ప్యాకెట్స్ బయటపడింది. పోలీసులు మొత్తం 2 కిలోల 395 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ సుమారు రూ.1,19,750గా అంచనా వేశారు. అలాగే గంజాయి రవాణాకు ఉపయోగించిన కారును కూడా సీజ్ చేశారు. ఈ ఘటనపై నెల్లికుదుర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 116/2026 కింద చీణూూ చట్టం సెక్షన్ 8(జ) తీ/ష 20(ఎ)(ఱఱ)(దీ) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసముద్రం సిఐ వై. సత్యనారాయణ కేసు దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించి గంజాయి పట్టివేతలో ప్రతిభ కనబరిచిన కేసముద్రం సిఐ వై. సత్యనారాయణ, నెల్లికుదుర్ ఎస్ఐ సీహెచ్. రమేష్ బాబు మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డా. శబరీష్ పి,ఐపీఎస్, మహబూబాబాద్ డిఎస్పీ ఎన్. తిరుపతి రావు ప్రత్యేకంగా అభినందించారు.

# కాళేశ్వరం పుష్కర శోభ
### – సరస్వతి అంత్య పుష్కరాలకు సర్వం సిద్ధం
### – నేడు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, రాష్ట్ర మంత్రులు చేతుల మీదుగా ప్రారంభం
### – తెల్లవారు జామున 5.43 గంటలకు తొలి పుణ్య స్నానం














**భూపాలపల్లి 20 మే (సాక్ష్యం)** పుష్కర ఏర్పాట్లను స్వయంగా మంత్రి శ్రీధర్ బాబు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ..ఎస్పీ సంకిర్త పరిశీలించారు. సీఎం వస్తారని హడావుడి అయన రాక కోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. 12 రోజులు హారతి, హోమాలు, పీఠాధిపతులు రానున్నారు. పుష్కర ఘాట్స్ వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం..30 నుండి 40లక్షల మంది భక్తులు తరలి రానున్నారు. కరీంనగర్ వరంగల్ డిపో లా నుండి 300 బస్సులను 480 ట్రిప్పులతో ఆర్టిసి ఏర్పాటు చేశారు. ఎలాంటి ట్రాఫిక్ జాం కాకుండా ఒన్ వే లతో పాటు ప్రైవేట్ పార్కింగ్ స్థలాలను చేశారు. ఆధ్యాత్మిక కాంతులతో మళ్లీ వెలుగులు విరజిమ్ముతున్న కాళేశ్వరం త్రివేణి సంగమం 12 రోజుల పాటు ఎనిమిది మంది బృందంతో హారతి శోభతో వెలిగిపోనుంది..12 రోజుల పాటు రుద్రాభిషేకం పూజలు నిర్వహిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించనున్నా పీఠాధిపతులు..పుష్కరాల మాదిరిగానే అంత్యపుష్కరాలకు పలువురు రానున్న పీఠాధిపతులు భక్తులు గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిణి సరస్వతీనదిలో పుణ్యస్నానాలు చేసి శ్రీకాళేశ్వర ముక్తీశ్వరుడిని దర్శించుకుంటారు. ప్రయాగ్ రాజ్ ను తలపిస్తున్న కాళేశ్వరం త్రివేణీ సంగమం..అంత్య పుష్కరాలకు అదిరిపోయే సెట్టింగ్స్..12 ఏళ్లకు ఒక్కసారి వచ్చే సరస్వతి అంత్య పుష్కరాలకు సమయం దగ్గర పడింది..గురువారం నుండి జూన్ 01 వరకు 12 రోజుల పాటు జరుగనున్న అంత్య పుష్కరాలకు అదిరిపోయేలా ఏర్పాట్లు చేశారు అధికారులు .. ప్రస్తుతం కాలేశ్వరం త్రివేణి సంగమం.... సరస్వతి పుష్కరాల శోభతో కొత్త రూపంతో కలకలడుతుంది ప్రయాగరాజును తలపిస్తు భక్తులను కనువిందు చేసేందుకు సిద్ధం అయ్యిందిగత ఏడాది సరస్వతి పుష్కరాలు జరిగాయి.. తాజాగా అంత్య పుష్కరాలకు కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద ఏర్పాట్లు చేశారు గురువారం సరస్వతి నది అంత్య పుష్కరాలు నిర్వహిస్తున్నారు.. అంత్య పుష్కరాలకు అద్భుతమైన సెట్టింగ్స్ తో ప్రత్యేక ఏర్పాట్లు చేసరు జ్ఞానసరస్వతి పుష్కర ఘాట్, వి ఐ పి ఘాట్ వద్ద ప్రత్యేక సెట్టింగ్స్ చేశారు.. సౌండ్స్ అండ్ లైటింగ్, ప్రత్యేక డెకరేషన్ చేసారు .. వి ఐ పి భక్తుల కోసం 40 ఆధునిక గుడారాలతో టెంట్ సిటీ నిర్మించారు..అంత్య పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యే అవకాశం ఉండడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు..వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు వస్తుండడంతో కొన్ని శాశ్వత నిర్మాణాలు చేస్తున్న అదికార యంత్రాంగం.. నవరత్న హారతుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా పూర్తి చేశారు అంత్య పుష్కరాలు జరిగే 12 రోజులు వివిధ ప్రాంతాల నుండి స్వామిజీలు, పీఠాదిపతులు రానున్నారు.. ప్రత్యేక హోమాలు ఉంటాయి.. మొదటిరోజు గురువారం రోజున మహా గణపతి హోమం ఉంటుంది..22వ తేదీన సుబ్రహ్మణ్య షాడాక్షరీ హోమం, 23వ తేదీన హయగ్రీవ హోమం, 24వ తేదీన నవగ్రహ హోమం, 25వ తేదీన మహా మృత్యుజయ హోమం, 26వ తేదీన దుర్గా సూక్త హోమం, 27వ తేదీన మహా సుదర్శన హోమం, 28వేద దక్షిణామూర్తి హోమం, 29వ తేదీన స్వయంవర పార్వతి హోమం, 30వ తేదీన ధన్వంతరి హోమం, 31వ మహారుద్ర హోమం, 01వ తేదీన లఘు చండీ మహా పూర్ణాహుతి ఉంటుంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు ఉన్న నేపథ్యంలో సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా శాశ్వత నిర్మాణాలు, ప్రత్యేక ఏర్పాట్లు చేశారు మహిళలకు స్నానపు గదులు దుస్తులు మార్చేందుకు ప్రత్యేక టెంట్లు షామియానాలు ఏర్పాటు చేశారు . భక్తుల కోసం కరీంనగర్ వరంగల్ డిపో నుండి 300 పైగా బస్సులను పుష్కరాలకు నడుపుతున్నట్టు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు ప్రతిరోజు 480 ట్రిప్పులతో భక్తులను పుష్కరాలకు చేరువేస్తూ తిరిగి గమ్యాలకు చేరుస్తాయని అధికారులు చెప్తున్నారు .. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా పోలీసులు భారీ ఏర్పాట్లు చేశారు ప్రత్యేక ప్రైవేట్ వాహనాల పార్కింగ్ స్థలం కూడా శుభ్రం చేసి పెట్టారు ప్రైవేట్ వాహనాలు వచ్చే భక్తులు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇతరులను ఇబ్బంది పెట్టకుండా రావాలని భూపాలపల్లి ఎస్పీ సంకీర్త కోరుతున్నారు అలాగే కొన్ని ప్రాంతం నుండి వచ్చే వారికి వన్ వే ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా భక్తులను తిరిగి వెళ్లేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి
# యంత్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించాలి
### – సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత
### – కేటీకే–1 ఇంక్లైన్ గనిలో మల్టీ డిపార్ట్ మెంటల్ కార్యక్రమ ఎస్ఓటుజిఎం కవింద్ర




**(సాక్ష్యం) న్యూస్...జయశంకర్ – భూపాలపల్లి, మే 20 :**ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించాలి. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత , కేటీకే–1 ఇంక్లైన్ గనిలో మల్టీ డిపార్ట్ మెంటల్ కార్యక్రమ ఎస్ ఓ టు జి ఎం కవింద్ర .భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో కేటీకే–1 ఇంక్లైన్ గనిలో మల్టీ డిపార్ట్ మెంటల్ కార్యక్రమ సమావేశం ఘనంగా నిర్వహించారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 18వ తేదీ నుండి సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్ మెంటల్ సమావేశాల కార్యక్రమంలో భాగంగా బుధవారం జరిగిన ఈ సమావేశానికి ఏరియా ఎస్ఓ టు జియం ఎస్. కవీంద్ర ముఖ్య అతిదిగా హాజరై మాట్లా డుతూ, సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలను అధి గమించ డానికి, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని, ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, పెరుగుతున్న ఖర్చులను ప్రతి ఉద్యోగి దృష్టిలో ఉంచుకొని డీజిల్ పై ఖర్చును తగ్గిస్తూ యంత్రాలను వినియోగించాలని, యంత్రాలకు ఆయిల్ లీకేజీలు కాకుండా చూడాలని అన్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో
## నూతన దేవరకొండ ఆర్డిఓ పద్మ ప్రియకుకు సన్మానం



**దేవరకొండ: మే 20 (సాక్ష్యం)** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన ఆర్డీవో గా విచ్చేసిన పి పద్మప్రియ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలవ తో సత్కరించారు. మెమొంటో అందించి శుభాకాంక్షలు తెలిపారు. మీరు మా ప్రాంతానికి రావడం ఎంతో ఆనందం అని కొనియాడారు తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతమైనటువంటి ఈ ప్రాంతానికి సేవ చేయడం వెనుకబడిన వర్గాలకు అభివృద్ధి అవసరమని ఈ ప్రాంతం బీసీ . ఎస్సీ. ఎస్టీ. మైనార్టీ వర్గాలు ఎక్కువ ఉన్నారని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ మెరుగైనటువంటి సేవలు చేయాలని కోరారు. మా సంఘం యొక్క సహాయ సహకారాలు సంపూర్ణంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్. కోటేశ్వరరావు. లౌడియా భాష నాయక్. గరిడి విజయభాస్కర్. బచ్చునబోయిన శివ. మల్లేష్. కలిక్. తదితరులు పాల్గొన్నారు.

### వేద పండితుడు వేణుగోపాల్

## ఆచార్యులు మృతి దేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట సాక్షి న్యూస్..** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన వేద పండితుడు గుండెపోటుతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట పట్టణంలోని వేణుగోపాల చార్యులు గారి స్వగృహంలో మృత దేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

### నూతన పార్టీ కమిటీ అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేసిన

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్..** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని మండలాలు, పట్టణాలకు సంబంధించిన నూతన పార్టీ కమిటీ అధ్యక్షుల నియామక పత్రాలను లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు కొత్త మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులను నియమించి వారికి అధికారిక నియామక పత్రాలను అందించారు. అలాగే ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల సత్యనారాయణను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. నూతనంగా నియమితులైన వారిలో బొమ్మలరామారం మండల అధ్యక్షునిగా చీర సత్యనారాయణ, తుర్కపల్లి మండల అధ్యక్షునిగా దిరావత్ శంకర్ నాయక్, రాజపేట మండల అధ్యక్షునిగా బూడిద పెంటయ్య, యాదగిరిగుట్ట మండల అధ్యక్షునిగా మంగ సత్యనారాయణ, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షునిగా ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, ఆలేరు మండల అధ్యక్షునిగా గంధమల్ల అశోక్, మోటకొండూరు మండల అధ్యక్షునిగా గంగాపురం మల్లేష్, గుండాల మండల అధ్యక్షునిగా ఇమ్మిడి దశరథ గుప్తా, ఆత్మకూరు మండల అధ్యక్షునిగా కందడి అనంతరెడ్డి, ఆలేరు పట్టణ అధ్యక్షునిగా కట్టేగొమ్ముల సాగర్ రెడ్డిలను నియమించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, పార్టీ బలోపేతం లక్ష్యంగా నూతనంగా నియమితులైన మండల, పట్టణ కమిటీలు సమిష్టి భావంతో పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నాయకులు పనిచేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉ ందన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు చూపడంలో కమిటీ సభ్యులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ ఆశయాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేసి, ఆలేరు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అలాగే నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాట్రపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

- హాజరైన నాలుగు హాస్పటల్ వైద్యులు
- ప్రారంభించిన గ్రామ సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మాచారి












**వర్ధన్నపేట డివిజన్ (రాయపర్తి ) మే 20, (సాక్ష్యం న్యూస్):** రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామం లో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం ను సర్పంచ్ రాపాక పద్మ బ్రాహ్మాచారి ప్రారంభించినారు. హన్మకొండ కు చెందిన ఏకశిలా హాస్పిటల్, లుమినస్ హాస్పిటల్, లక్ష్మీ నరసింహ హాస్పిటల్, అగర్వాల్ కంటి హాస్పిటల్, ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.సహకారంతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక వైద్యులు ఓపి చూసి గ్రామ ప్రజలకు మెడిసిన్ కూడా ఇవ్వడం జరిగింది అదేవిధంగా గుండె సంబంధిత పరీక్షలు, ఈసిజీ కూడా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మాచారి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఎల్లవేళలా తోడుగా ఉ ంటామని అన్నారు, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గ్రామ ప్రజల కోసం ఇకముందు కూడా మరెన్నో నిర్వహిస్తామని గ్రామ ప్రజలు ఆరోగ్యం పట్ల సరైన శ్రద్ధ తీసుకోవాలని కోరారు , ఇలాంటి వైద్య సేవలు మరెన్నో మా గ్రామానికి అందించాలని హాస్పిటల్ యజమాన్యాన్ని కోరారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు డా. సంధ్యారాణి గారు (స్త్రీల వైద్య నిపుణులు, గైనకాలజిస్ట్), డా. రణధీర్ ఐచీదీ (ఆర్థోపెడిక్ సర్జన్), డా.ూ. వీరేష్ వీజ౨ (న్యూరో సర్జన్), డా. ఐ. అశోక్ వీణ (జనరల్ ఫిజీషియన్), డా.అనూష (డైటీషియన్), డా. ఎ. లావణ్ వీదీదీూ,ఐజువీూ+ఐజజ (క్లినికల్ కార్డియాలజిస్ట్) డా. సింధూర మడుగుల వీూ వీజ౨ (యూరాలజిస్ట్), ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి రాజేందర్, ఉప సర్పంచ్ గుండ్లపల్లి మధు, వార్డు సభ్యులు:- చిట్యాల వెంకన్న, కోలుకొండ ప్రశాంత్, మహమ్మద్ యాస్మిన్ హుస్సేన్, ముప్పిడి మమత సంజీవ, వేల్పుగొండ ఉమా బిక్షపతి, మహమ్మద్ హాఫీజ అన్వర్, కందుకూరి నరేందర్, మహమ్మద్ నాసర్, గుమ్మడి రాజు ఎలేంద్ర వెంకన్న, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు , అంగన్వాడి టీచర్లు,గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సినీ నటుడు

## జూనియర్ ఎన్టీఆర్ 43వ జన్మదిన వేడుకలు








**చౌటుప్పల్ మే 20 (సాక్ష్యం** జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేష్ కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో 43 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేష్ మాట్లాడుతూ. తమిళనాడులో సినీ నటుడు విజయ్ ఆధ్వర్యంలో టీవీకే పార్టీ అధికారంలోకి వచ్చిన మాదిరిగానే తెలుగు రాష్ట్రాలలో జూనియర్ ఎన్టీఆర్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే జన్మదినం నాటికి జూనియర్ ఎన్టీఆర్ రాజకీయ పార్టీ స్థాపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభిమాన సంఘం నాయకులు బక్కతట్ల లింగస్వామి యాదవ్, చెవగోని మహేష్ గౌడ్, దేప శ్యాంసుందర్, సందగళ్ళ సతీష్ గౌడ్, చందుపట్ల సాయి నేత, తొర్పునూరి సాయి, కొయ్యడ నరసింహ, బక్కతట్ల యాదగిరి యాదవ్, కామిశెట్టి మణి, అచ్చిని మధు, బొడ్డేపల్లి నాగరాజు, అబ్బాస్, తూర్పింటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబ సమేతంగా స్వామివారిని

## దర్శించుకున్న ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి



**యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్..** ఉమ్మడి నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి కుటుంబ సమేతంగా బుధవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు వేద మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం మహా అద్భుతంగా ఉందని కెసిఆర్ హయాంలో కనివిని ఎరుగని రీతిలో అద్భుతమైన రీతిలో ఆలయాన్ని నిర్మించారని అన్నారు. ఈ ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని మున్ముందు కూడా ఈ ఆలయం మరింత పెద్ద ఎత్తున ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన క్షేత్రంగా వర్ధిల్లుతుందని ఆయన అన్నారు. కేసీఆర్ హయాంలో ఈ ఆలయాన్ని నిర్మించడం తమకందరికీ గర్వకారణంగా ఉందని తిరిగి భవిష్యత్తులో మళ్ళీ టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆయన అన్నారు. అనంతరం బుధవారం విలేకరులతో మాట్లాడుతూ

**ధాన్యాన్ని తరలించడంలో ప్రభుత్వం విఫలం : ఎమ్మెల్సీ కోటిరెడ్డి**

కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని గోదాములకు తరలించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఉమ్మడి నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన ధాన్యాన్ని తరలించడంలో విఫలమైందని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర లభించడం లేదని రైతుల పరిస్థితి దీనంగా మారిందని అన్నారు. తమ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులను నూటికి నూరుపాళ్ళు ఆదుకున్నామని అన్నారు. ఇటీవల భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఇది సరైనది కాదని అన్నారు. అదృష్టవశాత్తు ఎంపీ అయిన చామల కిరణ్ కుమార్ రెడ్డి తాను ఎక్కడి నుండి వచ్చారు. ఆలోచించుకోవాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెబుతున్నప్పటికీ ప్రజలను ఏమాత్రం పట్టించుకోకుండా వారిని సమస్యల ఊబిలోకి నేడుతోందని విమర్శించారు. ఆయన వెంట స్థానిక టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుణగంటి బాబురావు గౌడ్ ఉన్నారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే

## ఆన్లైన్ మందుల అమ్మకాలను నిలిపివేయాలి

- చౌటుప్పల్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి






**చౌటుప్పల్ మే 20 (సాక్ష్యం)** ఆన్ లైన్ మందులు అమ్మకాలు నిలిపివేయాలని కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్ ను నిలిపివేయాలని నకిలీ మందులు అమ్మకాన్ని నివారించాలి అని చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న కెమిస్టుల సమ్మెకు మద్దతుగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని మెడికల్ షాపుల యజమానులు బుధవారం షాపులను మూసివేసి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ప్లకార్డు లతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్నాథ్ వెంకటేశం మాట్లాడుతూ.. ఆన్ లైన్ మందుల విక్రయాలు ప్రజారోగ్యంపై వాటి ప్రభావం చూపుతాయని అన్నారు. లక్షలాదిమంది చిన్న కెమిస్ట్రీల జీవనోపాధి పై ఏర్పడుతున్న సమస్యలకు వ్యతిరేకంగా ఈ బంధు నిర్వహించామని అన్నారు.యువత డ్రగ్స్‌కు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్‌లో లభిస్తున్న నకిలీ మందుల వల్ల ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదం వాటిల్లుతోందని తెలిపారు. కార్పొరేట్ వ్యవస్థ అధిక డిస్కౌంట్లతో మందులు విక్రయించడం వల్ల చిన్న స్థాయి మెడికల్ షాపులు తీవ్రంగా నష్టపోతున్నాయని వాపోయారు.ప్రధానంగా ఆన్‌లైన్ ద్వారా మందుల అమ్మకాలను వెంటనే నిలిపివేయాలని, కార్పొరేట్ డిస్కౌంట్ విధానాలను రద్దు చేయాలని, నకిలీ మందుల అమ్మకాలను కట్టడి చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### ఆర్వో ప్లాంట్లను ప్రారంభించిన

## మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్









**చౌటుప్పల్ మే 20 (సాక్ష్యం)** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 7,12, 18వ, వార్డులలో దివిస్ పరిశ్రమ సహకారంతో 25,30,000/- రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్లను చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి దివిస్ పరిశ్రమ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు పాక చిరంజీవి, చింతల ఉ మామహేశ్వరి సాయిలు, బుడ్డ సురేష్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, బద్రి గాలయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎస్కే నబీబి జానీ బాబు, పస్తం గంగరాములు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, వార్డుల ప్రజలు, దివిస్ పరిశ్రమ మేనేజర్ కిషోర్, ప్రతినిధులు గోపికృష్ణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గట్టికల్ సర్పంచ్‌కి మాతృవియోగం

అంతక్రియాలకు హాజరైన మండల కాంగ్రెస్ టీమ్



**వర్ధన్నపేట, (రాయపర్తి )మే 20,(సాక్ష్యం న్యూస్) :** రాయపర్తి మండలం గట్టికల్ గ్రామ సర్పంచ్ చెవ్వ హేమలత తల్లి నెక్కొండ మండలం,అలంకార్ పేట గ్రామంలో అకాల మృతి చెందడం తో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రేడ్డి, బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, వర్ధన్నపేట ఏఎంసీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రేడ్డి, మహబూబ్నగర్ గ్రామ సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, మండల ఉ పాధ్యక్షుడు వల్లపు కుమార్, మండల సీనియర్ నాయకులు, ఊళ్ళేంగుల యాదగిరి, మాందాటి సుదర్శన్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మైనార్టీ నాయకులు ఎండి నయీమ్, ఎనగందుల మురళి, నరసింహుల రామూర్తి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని పార్థేవ దేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.

## ఆలయంలో చోరీ చేసిన ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్టు

హనుమకొండ, ఆత్మకూర్ 20 మే (సాక్ష్యం): వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు ఆలయ చోరీ కేసును 24 గంటల్లో ఛేదించి ఇద్దరు అంతర్రాష్ట్ర నేరస్తులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన నిందితుల నుండి పోలీసులు సుమారు 2లక్షల 40వేల రూపాయల విలువ ఆలయానికి సంబంధించిన 1080 గ్రాముల వెండి



సామాగ్రి, ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టుకు సంబంధించి పరకాల ఏసీపీ సతీష్ బాబు వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ఆంధ్రప్రదేశ్ భీమవరం ప్రాంతానికి చెందిన కల్లకూరి కిరణ్ బాబు, ఆంధ్రప్రదేశ్ అనంతపూర్ జిల్లాకు చెందిన సందీప్ కుమార్ ఇరువురు ఈనెల 18వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గూడెప్పాడు గ్రామంలోని ఆలయంలో ఆలయానికి సంబంధించిన వెండి సామాగ్రిని చోరీ చేశారు. ఈ చోరీపై ఆలయ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదుతో ఆత్మకూరు పోలీసులు వెంటనే స్పందించి పోలీసులకు అందుబాటులో ఉన్న టెక్నాలజీ వినియోగించి నిందితులను గుర్తించడం జరిగింది. రోజు ఉదయం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో చోరీకి పాల్పడిన ఇద్దరు అంతరాష్ట్ర దొంగలు ఆత్మకూరు పోలీసులకు చిక్కారు. చోరీలకు పాల్పడిన నిందితుల్లో ఒకడైన కిరణ్ బాబు ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో కలిపి మొత్తం 50 కి పైగా చోరీలకు పాల్పడినట్లుగా పోలీస్ విచారణలో వెల్లడైంది.

ఈ సందర్భంగా నిందితులను 24 గంటల్లో పట్టుకొని చోరీ సామగ్రిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ సంతోష్ తోపాటు అతని సిబ్బందిని ఏసీబీ అభినందించారు.

## ఉద్యమ తీరుపై చాయ్ పే చర్చ

మిర్యాలగూడ డివిజన్ మే 20 (సాక్ష్యం న్యూస్) తొలి,మలి దశ ఉద్యమంతోనే తెలంగాణ సాధన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ తీరు మలి దశ ఉద్యమంలో జరిగిన కార్యక్రమాలపై బుధవారం మిర్యాలగూడలోని ఎన్ఎస్పి క్యాంప్ ఇందిరా క్యాంటీన్ వద్ద జరిగింది. ఉద్యమ కారులను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందని సీనియర్ జర్నలిస్టు ఖాజా హామీదుద్దీన్ బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు



బంటు వెంకటేశ్వర్లు, తొలి దశ తెలంగాణ ఉద్యమ సంఘం అధ్యక్షులు లింగయ్య లు అన్నారు. రాష్ట్ర ఏర్పాటు రోజైనా ఉద్యమకారులను గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకార్లను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన వారికి మొదటి ప్రాధాన్యత జైలు పాలైన వారికి రెండో ప్రాధాన్యత ఇచ్చి ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు,ఆర్టీసీ నాయకులు ఇక్బాల్,కిషోర్, డైమండ్ చిన్న, గంధం సైదులు,సత్యనారాయణ,వేముల లింగయ్య,వరగాని కృష్ణమూర్తి , తడకమళ్ళ విజయకుమార్, మన్నెం లక్ష్మయ్య , కుక్కడపు మల్లయ్య,చిట్టిపోలు లింగయ్య,జయరాజు, రాపోలు పరమేష్, ఈశ్వరా చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగం

### ఆందోళన వ్యక్తం చేసిన డిప్యూటి స్పీకర్

భీమవరం,మే20: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కొంతమంది ఇప్పటికే ఆరు తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'దొంగ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం మానేయాలి' అంటూ వ్యాఖ్యానించారు. పాస్టర్ అభినయ్ దర్శన్‌పై కూడా రఘురామ తీవ్ర విమర్శలు చేశారు. 'పాస్టర్ అభినయ్ దర్శన్ మంచి నటుడు. దర్శకత్వం కూడా ఆయనే చేయాలని అనుకున్నాడు. అన్ని వేషాలు ఒకేసారి వేయాలని ప్రయత్నించాడు' అంటూ ఎద్దేవా చేశారు. తాను రెచ్చగొట్టడం వల్లే దాడులు జరుగుతున్నాయని ప్రచారం చేశారని, అలాంటి ఆరోపణలు తనపై రాకుండా పోలీసులు వెంటనే చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మత ప్రచారం పేరుతో అనేక నాటకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజోలులో సరెళ్ల విజయ్ ప్రసాద్ దళిత క్రైస్తవ శాంతి ర్యాలీ నిర్వహించారని ప్రస్తావించారు. క్రైస్తవ మతంలోకి మారిన వారికి రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని తెలిపారు. 'ఘర్ వాపసీ ద్వారా తిరిగి హిందూ మతంలోకి రావడానికి అవకాశం ఉంది' అని రఘురామ వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు.

## పంటల సంరక్షణ పై రైతులకు శాస్త్రవేత్తల మార్గదర్శనం

వరంగల్ 20 మే(సాక్ష్యం) పైడిపల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం జరిగింది. ఇందులో రైతులకు గ్రామ



పంచాయితీ ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా తక్కువ యూరియా వాడకం మీద అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వాడకం అంటే ఉదాహరణకు వరి పంటలో కేవలం 100 కిలోలు యూరియా 50 కిలోల డిఏపి మరియు 25 కిలోల పోటాష్ వాడుకోవాలని ఏవో రవీందర్ రెడ్డి సూచించారు తద్వారా సాగు ఖర్చును తగ్గించుకొని నేల, నీరు, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు అని అయన సూచించారు. అవసరం మేరకు రసాయ నాలను వాడుకోవాలి అంటే ఎరువులు, గడ్డి మందులు, పురుగుమందులు, తెగులు మందులు, సిఫారసు మేరకు మాత్రమే వాడాలని తద్వారా నేల నీరు మరియు వాతావరణ కాలుష్యమును తగ్గించుకో వచ్చు అని సూచించారు. అదేవిధంగా సాగునీటిని ఆదా చేయడం ద్వారా నీటి నిలువలను కాపాడాలని తద్వారా రాబోయే తరాలకు మంచి నీటి వనరులను మంచి చెరువులను మంచి నీటి సదుపాయాన్ని అవసరాలు నెరవేరే విధంగా ఉండాలని అయన తెలియజేశారు.

అదేవిధంగా పంట మార్పిడి అవసరం గురించి తెలియజేశారు ఈ వివిధ పంటలలో అధిక దిగుబడి సాధించడానికి పంట మార్పిడి ఏ రకంగా సహాయప డుతుంది అదేవిధంగా నేలసారం వృద్ధి అవుతుంది అని వివిధ పంటలలో ఉదాహరణగా సూచించారు వరికి ముందు పచ్చి రొట్ట పంటలు వేసుకోవడం వరి తర్వాత పెసర్లు, బబ్బెర్లు,మినుములు గాని వేసుకోవడం ద్వారా పప్పు దినుసులు అవసరాలు నెరవేరుతుంది. ఈ పంటలను నేలలో కలియ దున్నడం ద్వారా నేలా ఆరోగ్యం మెరుగవుతుంది తద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చు అని శాస్త్ర వేత్త పద్మజ తెలియజేశారు. అదేవిధంగా చెట్లను పెంచడం వలన వాతావరణ, నేల మరియు నీటి కాలుష్యాన్ని తగ్గించుకొని సుస్థిర ఆదాయాన్ని పొందడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆమె సూచించారు. మార్కెట్ లో గిరాకీ ఉన్న 962, ఆర్ యన్ ఆర్ 15048, డబ్లు జి యల్ 44, కె యన్ ఎం 1638 వంటి రకాల ను ఎంచుకోవడం వలన పంట బోనాస్ తో పాటు ఇతర దేశాలకి ఎగుమతి కి గిరాకీ ఎక్కువ ఉన్నట్లు సూచించారు కావున ఆ వరి రకాలని సాగు చేసి మంచి ఆదాయాన్ని పెంపొందించవచ్చని



ఆమె తెలియచేశారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ జి. పద్మజ వ్యవసాయ అదికారి రవీందర్ రెడ్డి , ఏఈవో ఆశదీప్ వ్యవసాయ విద్యార్థులు సిద్ధూ, పృథ్వి మరియు సారంగం యన్ ఎఫ్ యస్ఎం కన్సల్టెంట్, ఇఫ్కో కంపెనీ ప్రతినిధి విశాల్ షిండే, జీవన్ ఎండిఓ మరియు రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ విధమైనటు వంటి కార్యక్రమాలను ముందు ముందు కూడా జరపాలని అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాన్ని సీజన్ ప్రారంభం కాక ముందే జూన్ మాసంలో రైతులకు అవగాహన కల్పించడం కోసం ఉద్దేశించిన విగా ఇలాంటి కార్యక్రమాలను మునుముందు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా సేంద్రియ వ్యవసాయం గురించి రైతులు ఆసక్తిగా వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్

### చేయూత పింఛన్ల పంపిణీ పారదర్శకంగా జరగాలని ఆదేశం

మహబూబ్‌నగర్, మే 20 ( సాక్ష్యం బ్యూరో ) ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) మరియు చేయూత పింఛన్ల చేయూత పింఛన్ల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన లబ్ధిదారు లకు ప్రతి నెలా పింఛన్లు సక్రమంగా, పారదర్శకంగా అందేలా జిల్లా స్థాయిలో




అమలుపై హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య రంగరాజన్ జిల్లాల కలెక్టర్లు, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాన కిషోర్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పనులను మరింత వేగవంతం చేయాలని, అర్హులైన ప్రతి కార్మిక కుటుంబానికి పని దినాలు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి, పచ్చదనం పెంపు, చెక్‌డ్యామ్‌లు, కాలువల శుభ్రత వంటి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని సూచించారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స, విశ్రాంతి సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. అదేవిధంగా కూలీల వేతనాల చెల్లింపులు ఆలస్యం కాకుండా సకాలంలో జరిగేలా పర్యవేక్షణ బలోపేతం చేయాలని సూచించారు. పటిష్ట పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలని ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో గ్రామ పంచాయతీల్లో గ్రామ సంఘం (వీఓ) భవనాల నిర్మాణంలో 83 శాతం గ్రౌండింగ్ సాధించడంపై సెర్ప్ సీఈఓ అడిగిన ప్రశ్నకు స్పందించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మార్చి నెలలో గ్రామ సంఘ భవనాల నిర్మాణాన్ని మిషన్ మోడ్‌లో ప్రారంభించామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల కోసం జిల్లాలో మొత్తం 269 గ్రామ సంఘ భవనాలను విజయవం తంగా గ్రౌండింగ్ చేసినట్లు ఆమె వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరంలో మంజూరైన పనుల విషయంలో వేతన, మెటీరియల్ కంపోనెంట్ పురోగతిని నిత్యం సమీక్షిస్తూ, ఎన్ని పనులు గ్రౌండింగ్ దశకు చేరుకున్నాయి, ఎన్ని బేస్‌మెంట్ స్థాయికి చేరుకున్నాయనే అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నా మని చెప్పారు. నిరంతర పర్యవేక్షణ, సమన్వయంతో పనిచేయడం వల్లే 83 శాతం గ్రౌండింగ్ సాధించగలిగామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ ఇంచార్జి డీపీఓ వెంకటరెడ్డి, డీఆర్డీఓ నరసింహులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీరవిశంకర్ గొప్ప మానవతావాది

### జాతి నిర్మాణంలో ఆయనది గొప్ప పాత్ర

### ఆర్ట్ ఆఫ్ లివింగ్ వార్షికోత్సవంలో చంద్రబాబు

బెంగళూరు,మే20: 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ ఆధ్యాత్మిక నాయకుడే కాదు.. గొప్ప మానవతావాది అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బెంగళూరులో నిర్వహించిన ఆ సంస్థ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జాతి నిర్మాణానికి తోడ్పడుతున్న శ్రీశ్రీ రవిశంకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. సామరస్య సందేశం చేరవేతతో పాటు ఆధునిక భారత్‌కు ఆయన వారధి. అనేక ఖండాల్లో గురుదేవ్ దశాబ్దాలుగా సందేశాలు



ఇస్తున్నారు. ఒత్తిడి రహిత జీవితం, హింస లేని సమాజం కోసం ఆయన పాటుపడ్డారు. సమాజంలో నెలకొన్న సంఘర్షణలు, అస్థిరతను పారద్రోలేందుకు కృషి చేశారు. ప్రపంచ దేశాల నుంచి మారుమూల గ్రామాల వరకు అహింస స్థాపనకు పాటుపడ్డారు. 45 ఏళ్ల క్రితం సాధారణ విజన్‌తో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఏర్పడింది. ఈ సంస్థ వార్షికోత్సవంలో పాల్గొనడం గొప్ప గౌరవం.ఇది వ్యక్తిగత, వ్యవస్థ వేడుక కాదు..మానవత్వ విలువలకు వేడుక అని కొనియాడారు. ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాల కారణంగా దేశం ఇబ్బందుల్లో ఉంది. ఎంత కష్టకాలమైనా ఎదుర్కొనే గొప్ప నేత మోదీ ప్రధానిగా ఉన్నారు. ఏపీని టెక్నాలజీ హబ్‌గా రూపొందిస్తున్నాను. ఎన్నో కొత్త టెక్నాలజీలకు రాష్ట్రాన్ని వేదికగా చేస్తున్నాను. టెక్నాలజీలు ఎన్ని వచ్చినా ప్రశాంతత లేకుంటే ఉపయోగం ఉండదు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఏపీకి తన సేవలు అందించాలి. అత్యుత్తమ రాష్ట్రంగా నిలిపేందుకు గురూజీ సహకారం కావాలని చంద్రబాబు అన్నారు. ఐటీ సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ వేదికపై నిలిపారని ఆయన కొనియాడారు. అమెరికా సదస్సులో చంద్రబాబు గొప్ప విషయం చెప్పారు. యువతలో అత్యుత్తమ పరివర్తన సాధించడం తన లక్ష్యమన్నారు. నేడు ఆయన తన లక్ష్యాన్ని సాధించారు. అమెరికాలో ఏపీకి చెందిన 60-70 శాతం మంది ఐటీ ఉద్యోగులు తెలుగు మాట్లాడతారు. మేరీల్యాండ్, వర్జీనియా ప్రాంతాలు మినీ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నాయని శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు.

## కువైట్‌లో చంద్రగిరి మహిళ ఇక్కట్లు

### మహిళను వెనక్కి రప్పించాని సిఎం ఆదేశం

అమరావతి,మే20: కువైట్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ మహిళకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. బాధితురాలిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని ఆంధప్రదేశ్



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు ఆదేశించారు. చంద్రగిరి మండలం తొండవాడ గ్రామానికి చెందిన భాగ్యవతి ఉపాధి కోసం ఫిబ్రవరిలో కువైట్‌కు వెళ్లగా, అక్కడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఓ వీడియో విడుదల చేసింది. గృహ సహాయకురాలిగా పనిచేస్తున్న తనకు సంబంధిత ఏజెంట్లు సరైన ఉద్యోగ వీసా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేసింది. తాను శారీరక, మానసిక వేధింపులకు గురవుతున్నట్లు వీడియో ద్వారా తెలిపింది. స్వదేశానికి పంపాలంటే డబ్బులు చెల్లించాలని ఏజెంట్లు ఒత్తిడి చేస్తున్నారని పేర్కొంది. ఈ ఘటనపై వచ్చిన మీడియా కథనాలకు ముఖ్యమంత్రి కార్యాలయం వెంటనే స్పందించింది. బాధితురాలిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సీఎం సూచనలతో వెంటనే స్పందించిన ఏపీ ఎన్ఆర్టీ అధికారులు కువైట్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు ప్రారంభించారు. భాగ్యవతి భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఆమెను త్వరితగతిన స్వదేశానికి రప్పించే చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఈ ఘటనలో సంబంధిత ఏజెంట్ల పాత్రపై విచారణ జరపాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే న్యాయపరమైన చర్యలు కూడా తీసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఇక తిరుపతి జిల్లా యంత్రాంగం బాధితురాలి కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపుల్లో ఉంది. చంద్రగిరి పోలీసులు కూడా కుటుంబానికి భరోసా కల్పిస్తూ, భాగ్యవతి సురక్షితంగా తిరిగి వచ్చే వరకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటన మరోసారి విదేశీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. విదేశాలకు వెళ్లే ముందు అధికారిక అనుమతులు, వీసా వివరాలు పూర్తిగా పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు.



## రోడ్డు పక్కన తాటిముంజలు తిన్న చంద్రబాబు దంపతులు



చిత్తూరు,మే 20: ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి పాతరోజులను గుర్తు తెచ్చుకున్నారు. బుధవారం సీఎం దంపతులు కుప్పంకు బయలుదేరారు. ఈ క్రమంలో రహదారి పక్కన తాటి ముంజలు అమ్ముతున్న ద కార్మికుడి వద్ద సీఎం దంపతుల వాహనం ఆగింది. వారు స్వయంగా వాహనం దిగి, ఆ కార్మికుడి వద్ద తాటి ముంజలను కొనుగోలు చేయడమే కాకుండా, ఆయనతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ విషయాన్ని సీఎం తన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'కల్తీ లేదు... కార్బైడ్ లేదు.. పురుగు మందుల గోల లేదు.. మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్ననాటి రోజులు జ్ఞాపకానికి వచ్చాయన్నారు. తాటి ముంజలు అమ్మే వ్యక్తి కుటుంబ పరిస్థితులు, వ్యాపారం, యోగక్షేమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దకు వచ్చి సాదాసీదాగా మాట్లాడటంతో ఆ కార్మికుడు ఆనందంలో మునిగిపోయాడు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రజల కష్టం, వారి జీవన విధానం, సహజసిద్ధమైన ఆహారాల ప్రాధాన్యం గురించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం దంపతులు చూపిన ఈ నిరాడంబరత, అప్యాయతలను అక్కడున్న స్థానికులు ఎంతో ప్రశంసించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# బంగ్లాదేశ్ చేతిలో పాకిస్తాన్ చిత్తు

పాకిస్తాన్ కు వరుస పరాజయాల బెడద తప్పట్లేదు. బంగ్లాదేశ్ చేతిలో మరోసారి చిత్తు చిత్తుగా ఓడింది. సిల్హెట్ స్టేడియంలో బంగ్లాదేశ్ తో జరిగిన రెండో టెస్టులో 78 పరుగుల తేడాతో పరాజయాన్ని చవి చూసింది. రెండు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్‌ను 0-2 తేడాతో ఓడిపోయింది. బంగ్లాదేశ్ చేతిలో వైట్ వాష్ కు గురైంది. ఈ మ్యాచ్‌లో 437 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించలేక పాకిస్తాన్ 358 పరుగులకే ఆలౌట్ అయింది. ఇది.. ఆతిథ్య జట్టుకు ఘన విజయాన్ని అందించింది.తొలి ఇన్నింగ్ లో బంగ్లాదేశ్ 278 పరుగులకు ఆలౌట్ అయింది. లిట్టన్ దాస్ సెంచరీతో కదం తొక్కాడు. 126 పరుగులు చేశాడు. పాకిస్తాన్ బౌలర్లల్లో ఖుర్రం షెహజాద్- 4, మహ్మద్ అబ్బాస్- 3 వికెట్లతో చెలరేగారు. బౌలర్లు రాణించినా బ్యాటర్లు చేతులెత్తేశారు. తొలి ఇన్నింగ్ లో 232 పరుగులకే చాప చుట్టేసింది పాకిస్తాన్. బాబర్ ఆజమ్ చేసిన 68 పరుగులే టాప్ స్కోర్. లోయర్ ఆర్డర్ బ్యాటర్ సాజిద్ ఖాన్ 38 పరుగులతో ఆదుకోకపోతే మరింత అధ్వాన్నంగా మారేదా జట్టు పరిస్థితి.రెండో ఇన్నింగ్ లో కూడా తన దూకుడు కొనసాగించింది బంగ్లాదేశ్. ఈ ఇన్నింగ్ లో కూడా సెంచరీ నమోదైంది. ముష్ఫికుర్ రహీం 137 పరుగులు బాదాడు. అతనికి తోడుగా ఓపెనర్ మహ్మదుల్ హసన్ జాయ్- 52, లిట్టన్ దాస్ 69 పరుగులు చేయడంతో బంగ్లాదేశ్ స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. 390 వద్ద నిలిచింది. మొత్తంగా 437 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ ఇన్నింగ్ పడుతూ లేస్తూ సాగింది. జట్టు స్కోర్ 41 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఓపెనర్లిద్దరూ అవుట్ అయ్యారు. అజాన్ అవైస్- 21, అబ్దుల్లా ఫజల్- 6 పరుగులకు పెవిలియన్ చేరారు.ఆ తర్వాత కెప్టెన్ షాన్ మసూద్- 71, బాబర్ ఆజమ్- 47 పరుగులతో మూడో వికెట్ కు భారీ భాగస్వామ్యాన్ని అందించారు. వీరిద్దరూ అవుట్ అయ్యాక కూడా అదే పోరు కొనసాగింది. లోయర్ మిడిల్ ఆర్డర్ లో సల్మాన్ ఆఘా- 71, వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్- 94 పరుగులతో గెలిపించే ప్రయత్నం చేశారు గానీ మిగిలిన బ్యాటర్ల నుంచి వారికి ఎటువంటి సహకారం అందలేదు. సవూద్ షకీల్- 6, సాజిద్ ఖాన్- 28 పరుగులు చేయగా.. హసన్ అలీ, ఖుర్రం షెహజాద్ డకౌట్ అయ్యారు. దీంతో 358 పరుగుల వద్ద పాకిస్తాన్ ఇన్నింగ్ చతికిలపడింది. బంగ్లాదేశ్ బౌలర్ తైజుల్ ఇస్లాం.. పాకిస్తాన్ బ్యాటింగ్ ఆర్డర్ నడ్డి విరిచాడు. ఆరు వికెట్లు పడగొట్టి ఆ జట్టు పతనాన్ని శాసించాడు. నహీద్ రానా- 2 వికెట్లు తీసుకోగా.. షోరిఫుల్ ఇస్లాం, మెహదీ హసన్ మిరాజ్ ఒక్కో వికెట్ నేల కూల్చారు.

# కోహ్లీని చూసి నేర్చుకోండి..

## ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ జరుగుతున్న సమయంలో క్రికెటర్లు సోషల్ మీడియా యాక్టివిటీస్ కంటే కూడా ఆన్-ఫీల్డ్ పర్ఫార్మెన్స్ కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ స్పష్టం చేశారు. ఆటగాళ్లు రీల్స్ చేయడం, బిహైండ్ ది సీన్స్ కంటెంట్ తయారు చేయడంలో సమయాన్ని వృథా చేయకుండా క్రికెట్ పైనే పూర్తిగా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఆధునిక క్రీడల్లో సోషల్ మీడియా అనేది



ఒక ముఖ్యమైన భాగంగా మారినప్పటికీ, ఐపీఎల్ లాంటి పెద్ద టోర్నమెంట్లలో అది ఆటగాళ్లకు ఒక డిస్ట్రాక్షన్‌గా మారకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందని ధుమాల్ నొక్కి చెప్పారు. ఈ మేరకు ఆయన ఆటగాళ్ల ప్రవర్తనపై కొన్ని కీలక మార్గదర్శకాలను పంచుకున్నారు.

తాజాగా ఒక వార్తా సంస్థతో మాట్లాడిన ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని ఈ సందర్భంగా ఒక పర్ఫెక్ట్ ఉదాహరణగా పేర్కొన్నారు. విరాట్ కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాలో కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నప్పటికీ, ఆయన మైదానంలో ఉన్నప్పుడు కేవలం ఆటపైనే వంద శాతం ఫోకస్ పెడతారని గుర్తు చేశారు. కోహ్లీ తన అద్భుతమైన ప్రదర్శనల ద్వారానే ఎప్పుడూ రిజల్ట్స్ సాధించాడని, సోషల్ మీడియా రీల్స్ ద్వారా కాదని ఆయన స్పష్టం చేశారు. క్రికెటర్లు రీల్స్ లాంటి వర్చువల్ విషయాల కంటే రియాలిటీ పైనే ఫోకస్ పెట్టాలని హితవు పలికారు. టోర్నమెంట్ జరుగుతున్నంత కాలం ఆటగాళు ఇలాంటి రీల్స్ చేయడానికి దూరంగా ఉండటమే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్ లో క్రికెటర్ల సోషల్ మీడియా యాక్టివిటీస్ పై తీవ్రమైన చర్చ జరుగుతున్న నేపథ్యంలో చైర్మన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇటీవల పంజాబ్ కింగ్స్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ తోటి ఆటగాళ్లతో చేసిన బిహైండ్ ది సీన్స్ వ్లాగింగ్ కంటెంట్ పై బీసీసీఐ ఆయనను హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్న సమయంలో అర్ష్‌దీప్ తీసిన ఒక ట్రావెల్ వ్లాగ్ లో సహచర ఆటగాడు యుజ్వేంద్ర చాహల్ వేపింగ్ చేస్తూ కనిపించడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. తీవ్ర వివాదానికి దారితీసిన ఆ క్లిప్‌ను ఆ తర్వాత ఒరిజినల్ వీడియో నుండి ఎడిట్ చేసి తొలగించారు. మరో ఘటనలో స్నాప్‌చాట్ లో పోస్ట్ చేసిన ఒక వీడియోలో తిలక్ వర్మను ఉద్దేశించి అర్ష్‌దీప్ చేసిన కొన్ని కామెంట్లు కూడా నెటిజన్ల నుండి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నాయి. వరుస సోషల్ మీడియా వివాదాలు ఐపీఎల్ సీజన్ లో ఆటగాళ్ల ఆన్‌లైన్ ప్రవర్తనపై మళ్లీ అందరి దృష్టి పడేలా చేశాయి. ఇలాంటి సంఘటనలను అరికట్టడానికి ఈ నెల ప్రారంభంలోనే బీసీసీఐ అన్ని 10 ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కొత్త ఆపరేషనల్, సెక్యూరిటీ గైడ్‌లైన్స్‌ను పంపించింది. ఈ అడ్వైజరీలో ఆటగాళ్ల సోషల్ మీడియా ప్రవర్తన, యాంటీ కరప్షన్ ప్రోటోకాల్స్, హోటళ్లు అలాగే విమాన ప్రయాణాల్లో స్మోకింగ్ మరియు వేపింగ్ లపై ఉన్న నిషేధాల గురించి స్పష్టంగా పేర్కొన్నారు. టోర్నమెంట్ సమయంలో ఆటగాళ్ల క్రమశిక్షణను కాపాడటానికి ఫ్రాంచైజీలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బోర్డు సూచించింది. ఇకనైనా ప్లేయర్స్ సోషల్ మీడియాను పక్కన పెట్టి కేవలం క్రికెట్ పైనే దృష్టి పెడతారని యాజమాన్యం భావిస్తోంది.



# వైభవ్ పలు రికార్డులు నమోదు

రాజస్థాన్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ మరో సంచలన ఇన్నింగ్స్‌తో ట్రెండింగ్‌లోకి వచ్చాడు. తాజాగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తో మ్యాచ్‌లో 38 బంతుల్లోనే 93 పరుగులు బాది విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ క్రమంలోనే వైభవ్ పలు రికార్డులు నమోదు చేశాడు.అయితే ఐపీఎల్‌లో తొలి సీజన్ నుంచి ఆడుతున్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు సైతం ఏ ఎడిషన్‌లోనూ ఈ ఫీట్ సాధ్యం కాలేదు. ఈ స్టార్ క్రికెటర్లు తమతమ కెరీర్‌లో ఐపీఎల్‌లో సింగిల్ ఎడిషన్‌లో 50 సిక్స్‌లు బాదలేదు. కానీ, పట్టుమని పాతిక మ్యాచ్‌లు కూడా ఆడని వైభవ్ తన కెరీర్‌లో రెండో సీజన్ లోనే ఈ అరుదైన ఫీట్ సాధించాడు. ప్రస్తుత ఎడిషన్‌లో వైభవ్ తాజా మ్యాచ్‌తో 500 పరుగుల మార్క్ దాటేశాడు. ఇప్పటిదాకా 13 మ్యాచ్‌ల్లో 579 పరుగులు చేసిన అతడు టాప్ లో కొనసాగుతున్నాడు. దీంతో ప్రపంచంలోని ఏ టీ20 లీగ్‌లో అయినా 500ం పరుగుల మార్క్ టచ్ చేసిన అతిచిన్న వయసున్న క్రికెటర్‌గా రికార్డ్ కొట్టాడు. ఇది ఐపీఎలే కాదు, వరల్డ్ రికార్డ్ కూడా. ప్రస్తుతం అతడి వయసు 15ఏళు.. ఈ సీజన్‌లో వైభవ్ క్రీజులోవచ్చడంటే చాలు ఫోర్లు, సిక్సలతో తొలి ఓవర్ నుంచే బాదడం షురూ చేస్తున్నాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్ట్రైక్ రేట్‌తో 500ం పరుగులు చేసిన రికార్డు కొట్టాడు. ప్రస్తుతం అతడి స్ట్రైక్ రేట్ 233గా ఉంది. ఇదివరకు ఈ రికార్డు కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆండ్రీ రస్సెల్ 205 (2019 లో) స్ట్రైక్ రేట్ పేరిట ఉండేది. ఈ లిస్ట్‌లో వరుసగా అభిషేక్ శర్మ 202, నికోలస్ పూరణ్ 196 (2025లో), ట్రావిస్ హెడ్ (2024లో) 192 స్ట్రైక్ రేట్‌తో ఉన్నారు 13 మ్యాచ్‌ల్లో వైభవ్ 579 పరుగులు చేశాడు. ఇందులో 50 ఫోర్లు, 53 సిక్స్‌లు ఉండడం విశేషం. అంటే బౌండరీలతోనే వైభవ్ 518 రన్స్ సాధించడన్నమాట! ఈ సీజన్ లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా వైభవ్ టాప్‌లో కొనసాగుతున్నాడు. ఆరెంజ్ క్యాప్ ప్రస్తుతం అతడి దగ్గరే ఉంది.అంతర్జాతీయ క్రికెట్ లో అరంగేట్రం చేయకముందే ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు బాదిన మూడో అన్‌క్యాప్డ్ బ్యాటర్‌గా వైభవ్ కొనసాగుతున్నాడు. ఈ ఇన్నింగ్స్‌తో రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ (573 రన్స్, 2024లో)ను అధిగమించాడు. కాగా ఈ లిస్ట్‌లో రాజస్థాన్ యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ టాప్‌లో ఉన్నాడు. అతడు 2023లో రాజస్థాన్ తరఫున 625 పరుగులు చేశాడు. జైస్వాల్ తర్వాత రెండో స్థానంలో షాన్ మార్ష్ ఉన్నాడు. మార్ష్ 2018లో పంజాబ్ కింగ్స్ తరఫున 616 పరుగులు సాధించాడు. అయితే రాజస్థాన్ ఇంకో మ్యాచ్ ఆడాల్సి ఉంది. అలాగే ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై అయితే అక్కడా ఇంకో రెండు, మూడు మ్యాచ్‌లు ఆడే ఛాన్స్ ఉంటుంది. అందుకే ఈ జైస్వాల్ రికార్డు ఈ సీజన్ లోనే బ్రేక్ అయినా ఆశ్చర్యం లేదు!

# గిల్ వైఖరిపై రిషభ్ పంత్ సోదరి తీవ్ర అసంతృప్తి

టీమిండియా సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వైదొలిగిన తర్వాత టెస్టు జట్టు భవిష్యత్తు నాయకుడిగా రిషభ్ పంత్‌ను భావించారు. ఇందులో భాగంగానే అతడికి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగించారు. అయితే, అఫ్గానిస్థాన్‌తో జరగబోయే ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం ప్రకటించిన జట్టులో పంత్ స్థానంలో కేఎల్ రాహుల్‌ను వైస్ కెప్టెన్‌గా బీసీసీఐ నియమించింది. కేవలం ఫామ్ లేమి వల్లే పంత్‌ను తొలగించారని భావిస్తున్న తరుణంలో, దీని వెనుక కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రాజకీయాలు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ వైరల్ అయ్యింది. పంత్ భవిష్యత్తులో తనకు ఎక్కడ పోటీగా మారుతాడోనని, గిల్ కావాలనే వెనుకనుంచి చక్రం తిప్పి వయసు పైబడిన కేఎల్ రాహుల్‌ను వైస్ కెప్టెన్ స్థానంలో కూర్చోబెట్టాడనేది ఆ పోస్ట్ సారాంశం.సాధారణ అభిమానులు చేసే ఇలాంటి ఆరోపణలను అంతా కొట్టిపారేసేవారే, కానీ ఈ వివాదానికి రిషభ్ పంత్ సొంత సోదరి సాక్షి పంత్



తోడవడంతో కథ సరికొత్త మలుపు తిరిగింది. గిల్‌ను విమర్శిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఒక రీల్‌ను సాక్షి పంత్ లైక్ చేయడం సోషల్ మీడియాలో దావానలంలా వ్యాపించింది. పంత్ కుటుంబం కూడా గిల్ వైఖరిపై తీవ్ర అసంతృప్తితో ఉందనడానికి ఇదే నిదర్శనమని అభిమానులు భావిస్తున్నారు. అయితే ఈ రచ్చపై అటు పంత్ కానీ, ఇటు సాక్షి కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు. సాక్షి పంత్ చేసిన ఆ ఒక్క లైక్‌తో సోషల్ మీడియా వేదికగా పంత్, గిల్ అభిమానుల మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. టెస్ట్ క్రికెట్‌లో అద్భుతమైన రికార్డు ఉన్న పంత్‌ను వైస్ కెప్టెన్సీ నుంచి తొలగించడం ముమ్మాటికీ అన్యాయమని కొందరు వాదిస్తుంటే, గత కొంతకాలంగా ఇంగ్లాండ్ పర్యటన మినహా మిగిలిన సిరీస్‌లలో పంత్ ఘోరంగా విఫలమయ్యాడని, అందుకే సెలక్టర్లు సరైన నిర్ణయం తీసుకున్నారని మరికొందరు సమర్థిస్తున్నారు. మరోవైపు గిల్‌ను బద్నాం చేయడానికి కావాలనే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారంటూ గిల్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌తో సంబంధం లేకపోయినప్పటికీ, జూన్ 6 నుంచి చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా అఫ్గానిస్థాన్‌తో జరగనున్న ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం బీసీసీఐ పూర్తిస్థాయి బలమైన జట్టును ఎంపిక చేసింది. ఈ జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టిన దేవదత్ పడిక్కల్‌తో పాటు హర్ష్ దూబే, గుర్నూర్ బ్రార్ వంటి కుర్రాళ్లకు తొలిసారి చోటు దక్కింది. జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలకు పనిభారం తగ్గించేందుకు విశ్రాంతి కల్పించారు.మైదానంలో ఆట కంటే కూడా ఇప్పుడు టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ రాజకీయాలు, ఆటగాళ్ల మధ్య విభేదాలు బయటకు రావడం భారత క్రికెట్ ప్రేమికులను ఆందోళనకు గురిచేస్తోంది. కెప్టెన్సీ రేసు కోసం ఆటగాళ్ల మధ్య ఇలాంటి ప్రచ్ఛన్న యుద్ధాలు నడవడం జట్టు సమగ్రతను దెబ్బతీసే ప్రమాదం ఉంది. మరి ఈ వివాదంపై బీసీసీఐ పెద్దలు లేదా సదరు ఆటగాళ్లు స్పందించి చెక్ పెడతారేమో చూడాలి.

# ఒక్క స్థానం కోసం 5 జట్ల మధ్య భీకర పోరు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 ప్లే ఆఫ్స్ రేసు రసవత్తరంగా మారింది. లీగ్ దశ 24న ముగుస్తుంది. ఇప్పటి వరకు ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు ప్లే



ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. ప్లే ఆఫ్స చేరే నాలుగో జట్టు ఏదో తేలాల్సి ఉంది. మిగిలిన ఆ ఒక్క స్థానం కోసం ఏకంగా 5 జట్లు పోటీ పడుతున్నాయి. ప్లే ఆఫ్స‌లో మిగిలి ఉన్న నాలుగో బెర్త్ కోసం రాజస్తాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య పోటీ నెలకొని ఉంది. లక్నోపై నెగ్గిన రాజస్తాన్ రాయల్స్ 14 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకోగా.. పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది.

ఇక చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు చెరో 12 పాయింట్లతో ఉండగా.. కేకేఆర్ 11 పాయింట్లతో ఉంది.రాజస్తాన్, పంజాబ్, చెన్నై, ఢిల్లీ జట్లకు ఒక్కో మ్యాచ్ మిగిలి ఉండగా.. కేకేఆర్‌కు రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్లే ఆఫ్స‌లో మిగిలి ఉన్న నాలుగో బెర్త్ ఈ ఐదు జట్లలో ఒకదానికి దక్కే ఛాన్స్ ఉంది. అధికారికంగా 5 జట్లు రేసులో ఉన్నా.. ప్రస్తుతం ఉన్న ఫామ్‌ను బట్టి చూస్తే ప్లే ఆఫ్స చేరే అవకాశాలు ఒక జట్టుకే ఎక్కువగా ఉన్నాయి.రాజస్థాన్ రాయల్స్ 14 పాయింట్లతో ప్రస్తుతం 4వ స్థానంలో ఉంది. ఒక మ్యాచ్ మిగిలి ఉంది. ముంబై ఇండియన్స్‌తో మే 24న పోరు ఉంది. ఇందులో నెగ్గితే ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా రాజస్తాన్ రాయల్స్ నేరుగా ప్లే ఆఫ్స చేరుతుంది. అయితే ముంబైని ఓడించడం అంత సులభం కాదు. ఇక 5వ స్థానంలో ఉన్న పంజాబ్ కింగ్స్ ప్రస్తుతం 13 పాయింట్లతో ఉన్నాయి.

పంజాబ్ కింగ్స్ తన చివరి మ్యాచ్‌ను ఈ నెల 23న లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడనుంది. ఇందులో నెగ్గితే 15 పాయింట్లకు చేరుకుంటుంది. అప్పుడు చెన్నై, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తమ చివరి మ్యాచ్‌ల్లో నెగ్గినా ప్లే ఆఫ్స్‌కు చేరవు. ఎందుకంటే చెన్నై, ఢిల్లీ జట్లు చివరి మ్యాచ్‌ల్లో నెగ్గితే 14 పాయింట్లకు చేరుకుంటాయి. కానీ, పంజాబ్ ఖాతాలో 15 పాయింట్లు ఉంటాయి.ఇక కేకేఆర్ ప్లే ఆఫ్స చేరాలంటే చివరి రెండు మ్యాచ్‌ల్లో తప్పక నెగ్గాల్సి ఉంది. ముంబైతో ఈ నెల 20న ఆడనుంది. అనంతరం 24న ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో కేకేఆర్ నెగ్గాలి. ఒక్క దాంట్లో ఓడినా ప్లే ఆఫ్స నుంచి తప్పుకుంటుంది. గెలిచిన తర్వాత కూడా పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.ప్రస్తుతం ఉన్న పరిస్థితులను చూస్తే.. పంజాబ్ కింగ్స్‌కు ప్లే ఆఫ్స చేరేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ఆ జట్టు లక్నోతో ఆడాల్సి ఉంది. ఇక రాజస్తాన్ రాయల్స్ ముంబైతో.. కేకేఆర్ ముంబై, ఢిల్లీ జట్లతో.. చెన్నై సూపర్ కింగ్స్ గుజరాత్ టైటాన్స్‌లతో ఆడాల్సి ఉంది. పంజాబ్ గెలిస్తే..చెన్నై, ఢిల్లీ జట్లు ఎలిమినేట్ అవుతాయి.

# నా విజయానికి రాజ్ కుమార్ శర్మనే కీలక కారణం

ఐపీఎల్ లో విరాట్ కోహ్లీ తనదైన శైలిలో దూసుకెళ్తోన్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఐపీఎల్ 2025 విజయాలను పునరావృతం చేయాలనే లక్ష్యంతో, ఆర్‌సీబీకి కోహ్లీ అద్భుతమైన ఆరంభాన్ని అందించాడు. మార్చి 28న సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 38 బంతుల్లో అజేయంగా 69 పరుగులు చేసి ఆర్‌సీబీని 6 వికెట్లతో గెలిపించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో 18 బంతుల్లో 28 (2 ఫోర్లు, 1 సిక్స్) నమోదు చేయగా, రాజస్థాన్ రాయల్స్‌తో ఏప్రిల్ 10న 16 బంతుల్లో 32 పరుగులు చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌పై 19, ఇంకొక మ్యాచ్‌లో 38 బంతుల్లో 50 పరుగులు సాధించాడు. గుజరాత్ టైటాన్స్‌పై 44 బంతుల్లో 81 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ సాధించిన కోహ్లీ, ఐపీఎల్‌లో 800 ఫోర్లు కొట్టిన తొలి ఆటగాడయ్యాడు. లక్నో, ముంబైపై డక్‌లు ఎదుర్కొన్నా, కోల్‌కతాపై (60 బంతుల్లో 105లి) అజేయ శతకంతో తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. 13 ఇన్నింగ్ లల్లో 542 పరుగులు చేశాడీ రన్ మెషీన్. బ్యాటింగ్ యావరేజ్ 54.20. ఇందులో



అయిదు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ ఉంది.తాజాగా తన చిన్నప్పటి కోచ్ రాజ్ కుమార్ శర్మను కలిశాడు విరాట్ కోహ్లీ. ఆయన పాదాలను తాకి ఆశీర్వాదాన్ని తీసుకున్నాడు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాడు. తన విజయానికి ఆయనే కీలక కారణమని కోహ్లీ స్పష్టం చేశారు. తాను ఈ స్థాయికి చేరుకోవడంలో రాజ్ కుమార్ శర్మ కష్టం ఎంతో ఉందని పేర్కొన్నాడు. దశాబ్దాలపాటు రాజ్ కుమార్ తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాడు విరాట్ కోహ్లీ. “రాజ్‌కుమార్ శర్మ సార్ నన్ను ఎనిమిదేళ్ల వయస్సు నుండి చూస్తున్నారు, అప్పటి నుండి నేను ఆయన అకాడమీలో శిక్షణ పొందాను. ఆట గురించి నాకు తెలిసిన ప్రతిదీ, బ్యాటింగ్ టెక్నిక్స్ అన్నీ ఆయనే నేర్పించారు.

ఈ రోజు నేను ఉన్న ఆటగాడిని కావడానికి ఆయన కారణం.” అని చెప్పాడు. రెడ్ బాల్ క్రికెట్ పట్ల వారిద్దరూ తమ అపారమైన గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ ఫార్మాట్‌కు ఉన్న ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ శర్మ మాట్లాడుతూ విరాట్ కోహ్లీతో ఎల్లప్పుడూ రెడ్ బాల్ క్రికెట్ గురించే చెప్పేవాడినని, అదే నిజమైన క్రికెట్ అని వ్యాఖ్యానించారు. ఆయన అభిప్రాయంతో విరాట్ కోహ్లీ ఏకీభవించాడు. తమకు క్రికెట్ వారసత్వం అంటే రెడ్ బాల్ ఫార్మటేనని స్పష్టం చేశారు.



## 'రా కింగ్' మంచు మనోజ్ బర్త్ డే సందర్భంగా "డేవిడ్ రెడ్డి" మూవీ టీజర్ రిలీజ్, ఈ దసరాకు గ్రాండ్ పాన్ ఇండియా రిలీజ్ కు వస్తున్న మూవీ

'రా కింగ్' మంచు మనోజ్ నటిస్తున్న కొత్త సినిమా "డేవిడ్ రెడ్డి". ఈ సినిమాను వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్, ట్రూ రాడిక్స్ బ్యానర్స్ పై నల్లగంగుల వెంకట్ రెడ్డి, భరత్ మోటుకూరి నిర్మిస్తున్నారు. డైరెక్టర్ హనుమా రెడ్డి యక్కంటి రూపొందిస్తున్నారు. బ్రిటీష్ కాలం నాటి బ్యాక్ డ్రాప్ తో ఇంటెన్స్ యాక్షన్ డ్రామా కథతో భారీ పాన్ ఇండియా చిత్రంగా "డేవిడ్ రెడ్డి" సినిమా తెరకెక్కుతోంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడలో రూపొందుతున్న ఈ చిత్రం ఈ దసరా పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు 'రా కింగ్' మంచు మనోజ్ పుట్టినరోజు సందర్భంగా "డేవిడ్ రెడ్డి" సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఎలా ఉందో చూస్తే - 1897 నుంచి 1920 మధ్య బ్రిటీష్ పాలనా కాలం నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలోని ప్రతి విజువల్, ప్రతి షాట్, నటీనటుల ఎంపిక ఇలా...అన్ని విషయాల్లో హై క్వాలిటీ మేకింగ్ వ్యాల్యూస్ కనిపిస్తున్నాయి. మహాత్ముడి అహింసా మార్గానికి భిన్నంగా హింసా మార్గాన్ని ఎంచుకుంటాడు డేవిడ్ రెడ్డి. అమాయక భారతీయుల్ని హింసిస్తున్న ఆంగ్లేయులపై ప్రతి దాడులు చేస్తూ వారికి దడ పుట్టిస్తాడు. దేశంలో నెహ్రూ, బోస్ వంటి అగ్ర నాయకులు డేవిడ్ రెడ్డి గురించి తెలుసుకుంటూ ఉంటారు. మరోవైపు డేవిడ్ రెడ్డి రూపంలో తమ సామ్రాజ్యానికి పొంచి ఉన్న ప్రమాదం గురించి లండన్ లోని బ్రిటీష్ ఇంటెలిజెన్స్ వార్ రూమ్ లో చర్చలు జరుగుతుంటాయి. 50 బెటాలియన్లలోని 2 వేల మందిని ఒంటరిగా ఎదుర్కొన్న డేవిడ్ రెడ్డి సాహసం, దేశాన్ని మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్న అతని వ్యక్తిత్వం బ్రిటీషర్స్ ను ఆకర్షిస్తుంది. డేవిడ్ రెడ్డిని తమ కోసం పనిచేసేలా ఒప్పించాలని బ్రిటీషర్స్ ప్లాన్ చేస్తారు. అమాయకుల్ని కాపాడే డేవిడ్ రెడ్డి దేశాన్ని ఎందుకు మోసం చేయాలనుకున్నాడు ?, భారతీయులే అతన్ని అరెస్ట్ చేయాలని ఎందుకు కోరుకున్నారు ?, డేవిడ్ రెడ్డి అంతిమ లక్ష్యం ఏంటి, బ్రిటీష్ యువతితో అతని ప్రేమ కథ ఎలా సాగింది...? ఇలాంటి అంశాలతో టీజర్ ఆద్యంతం ఆసక్తి కలిగించింది. డేవిడ్ రెడ్డి కాదు రాక్షస రెడ్డి అని బ్రిటీషర్స్ భయంతో చెప్పడం అతని క్యారెక్టర్ లోని వైల్డ్ నెస్ ను చూపిస్తోంది. డేవిడ్ రెడ్డి పాత్రలో మంచు మనోజ్ ఇంటెన్స్ పర్ ఫార్మెన్స్ చేశారు. ఆయన చేసిన యాక్షన్ సీక్వెన్స్ లు టీజర్ కు హైలైట్ గా నిలుస్తున్నాయి.

## రాకింగ్ మంచు మనోజ్, అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ కాంబినేషన్ లో 'వడ్డీ కాసుల వాడ' టైటిల్ లాంచ్

రాకింగ్ మంచు మనోజ్ స్టైలిష్ కమ్‌బ్యాక్‌కు రంగం సిద్ధమైంది. ఏటీవీ సమర్పణలో ఏకే ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ పై 'వడ్డీ కాసుల వాడ' సినిమాను ప్రకటించారు. మనోజ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన 'వడ్డీ కాసుల వాడ' టైటిల్ కాన్సెప్ట్ వీడియో సోషల్ మీడియాలో దూసుకెళ్తుంది. ఈ వీడియోకు అద్భుతమైన స్పందన వస్తుంది. టైటిల్ క్యాచీగా ఉండడం, మనోజ్ మ్యానరిజానికి తగ్గట్టుగా ఉండడంతో అందరిని ఇట్టే ఆకట్టుకుంది. వీరి కాంబినేషన్ లో 2010లో బిందాస్ సినిమా వచ్చింది. బిందాస్ లాంటి బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత ఇన్నాళ్లకు హీరో మనోజ్ మళ్లీ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్ తో జతకట్టడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. బిందాస్ సినిమాకు ఒక స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉంది. ఇప్పుడు మళ్లీ అదే వైబ్‌ను చూడబోతున్నామని తాజా వీడియో చూస్తే అర్థం అవుతుంది. టైటిల్ కాన్సెప్ట్ వీడియోలో మనోజ్ సంతకం చేస్తూ తన కామెడీ టైమింగ్ ని చూపించారు. మనోజ్ అంటే ఎనర్జీ, హ్యూమర్ అని తెలిసిందే. మరోసారి అదే స్థాయి పెర్ఫార్మెన్స్ ను వడ్డీ



కాసుల వాడలో చూడబోతున్నామని తాజా వీడియో చూస్తే అర్థం అవుతుంది. ఇక మనోజ్ నుంచి ఓ సాలిడ్ కమర్షిల్ సినిమా కోరుకుంటున్న ఫ్యాన్స్ కు వడ్డీ కాసుల వాడ ఫుల్ మీల్స్ అని చెప్పొచ్చు. మనచుట్టు, మన జీవితంలో ఈఎంఐలు భాగమైపోయాయి. అదే కాన్సెప్ట్ తో వడ్డీ కాసుల వాడ రూపొందుతుంది. ఈఎంఐ, వాయిదాల నేపథ్యంలో కథ సాగుతుందని దానికి కావాల్సినంత హాస్యాన్ని జోడించినట్లు తెలుస్తుంది. ఈ వీడియోలో మనోజ్ దేవుడిని కోరుకోవడం చూస్తుంటే నవ్వు ఆగడం లేదు. ఆయనకు ఉన్న ఇబ్బందులు, ఆర్థిక పరిస్థితులు తనదైన స్టైల్ లో దేవిడిని మొక్కడం చూస్తుంటే ఈ టైటిల్ సరిగ్గా సరిపోతుంది అనిపిస్తుంది. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు కూడా ఈ టైటిల్ బాగా కనెక్ట్ అవుతుంది. అయితే సినిమాలో కేవలం కామెడీ మాత్రమే కాదు గుండెను పిండేసే భావోద్వేగాలు కూడా ఉన్నట్లు అర్థం అవుతుంది. మొత్తం మీద కామెడీ, భావేద్యేగాలతో మనోజ్ అలరించబోతున్నట్లు తెలుస్తుంది. తేజ్ ఉప్పలపాటి రచన, దర్శకత్వంలో పూర్తి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వడ్డీ కాసుల వాడ రూపొందుతోంది. ఈ సినిమాతో వింటేజ్ మనోజ్ ఎనర్జీ, ఆయన కామెడీ టైమింగ్ చూడబోతున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. అలాగే అందరికి కనెక్ట్ అయ్యే కథ, ఫ్యామిలీ ఎమోషన్స్ తో ఫుల్ మీల్స్ అందిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. మనోజ్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన వీడియోకు వస్తున్న స్పందనకు సంతోషం వ్యక్తం చేస్తూ.. త్వరలోనే సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ అందిస్తామని పేర్కొన్నారు. ఏకే ఎంటర్‌టైన్మెంట్స్ నేతృత్వంలో రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కిశోర్ గరికపాటి, అజయ్ సుంకర, దయా పన్నెం సహా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

## భారీ సర్ప్రైజ్ తో 'హీ-మ్యాన్ అండ్ ది మాస్టర్స్ ఆఫ్ ది యూనివర్స్' తెలుగు ట్రైలర్ - హీ-మ్యాన్‌గా నిఖిల్ సిద్ధార్థ వాయిస్


హాలీవుడ్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన చిత్రం 'హీ–మ్యాన్ అండ్ ది మాస్టర్స్ ఆఫ్ ది యూనివర్' ఇప్పుడు ఇండియన్ ఆడియన్స్‌ను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన ఇంగ్లీష్ ట్రైలర్ ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తించగా, తాజాగా విడుదలైన తెలుగు ట్రైలర్ తెలుగు ప్రేక్షకులకు అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చింది. తెలుగు వెర్షన్‌లో హీరో హీ–మ్యాన్ పాత్రకు యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ తన వాయిస్ అందిస్తున్నారు. కార్తికేయ, కార్తికేయ 2, స్పై సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నిఖిల్ ఇప్పుడు ఈ ఐకానిక్ పాత్రకు డబ్బింగ్ చెప్పడం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇక విలన్ స్కెలెటర్



పాత్రకు ప్రముఖ నటుడు ఆదిత్య మీనన్ తన బేస్ వాయిస్‌ను అందించగా, డంకన్ పాత్రకు సీనియర్ నటుడు రావు రమేష్ వాయిస్ ఇవ్వడం విశేషం. ఈ పవర్‌ఫుల్ తెలుగు వాయిస్ కాస్ట్ కారణంగా 'ఎటెర్నియా' ప్రపంచంలోని యాక్షన్, ఎమోషన్, ఫాంటసీ వంటి అంశాలు తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరవనున్నాయి. అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ నిర్మాణంలో, ట్రావిస్ నైట్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నికోలస్ గలిట్జైన్ ప్రిన్స్ ఆడమ్/హీ–మ్యాన్‌గా నటిస్తుండగా, కమిలా మెండెస్ టీలా పాత్రలో కనిపించనున్నారు. అలాగే జారెడ్ లెటో స్కెలెటర్ పాత్రలో నటిస్తుండగా, మ్యాన్–అట్–ఆర్మ్స్ పాత్రలో ఇడ్రిస్ ఎల్బా కనిపించనున్నారు. అలిసన్ బ్రి, మొరెనా బక్కారిన్, క్రిస్టెన్ విగ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న 'హీ–మ్యాన్' ప్రపంచాన్ని కొత్త తరానికి గ్రాండ్‌గా పరిచయం చేయబోతోంది. ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ అంతర్జాతీయంగా విడుదల చేయనుంది. జూన్ 5వ తేదీన ఇంగ్లీష్ తో పాటు హిందీ, తెలుగు, తమిళ్, మలయాళం భాషలలో భారత దేశంలో విడుదల కానుంది.

## ఓటిటిలోకి సతీ లీలావతి

మెగా కోడలు లావణ్య త్రిపాఠి కొణిదెల వివాహం తర్వాత వెండితెరపై నటించిన సరికొత్త రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం సతీ లీలావతి. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా, 'భీమిలి కబడ్డీ జట్టు'వంటి చిత్రాల ఫేమ్ డైరెక్టర్ తాతినేని సత్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోవడంతో, థియేట్రికల్ రన్ చాలా త్వరగానే ముగిసిపోయింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఎవరూ ఊహించని విధంగా కేవలం 12 రోజుల వ్యవధిలోనే ఈ సినిమాను ఓటీటీ వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్‌లోకి తీసుకువచ్చింది. మెగా ఫ్యామిలీకి చెందిన ఒక నటి నటించిన సినిమా ఇంత తక్కువ సమయంలో ఓటీటీ బాట పట్టడం టాలీవుడ్‌లో ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రముఖ డిజిటల్ ఎ÷–లాట్‌ఫామ్‌లు




'సన్ నెక్స్ట్' తో పాటు జియో హాట్‌స్టార్‌లు ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా, మే 20 నుంచే తెలుగుతో పాటు తమిళ భాషల్లోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే కథలో లీలావతి (లావణ్య త్రిపాఠి) ఒక స్టార్ డైరెక్టర్. చిన్నతనం నుంచి తల్లిదండ్రుల గొడవల వల్ల కొన్ని మానసిక భయాలతో పెరుగుతున్న ఆమెకు సైకాలజిస్ట్ రామ్ సేతు (దేవ్ మోహన్) అండగా నిలబడి ఆ భయాల నుండి బయటపడేస్తాడు. ఈ క్రమంలోనే ఇద్దరూ ప్రేమలో పడి పెళ్లి చేసుకుంటారు. అయితే పె÷–ల్లైన మూడేళ్ల తర్వాత, తాను వేరే అమ్మాయి (మడోన్నా సెబాస్టియన్)తో ప్రేమలో ఉన్నానని, తనకు విడాకులు కావాలని రామ్ సేతు భార్యను కోరతాడు. దీంతో షాక్‌కు గురైన లీలావతి భర్తను ఇంట్లోనే బంధిస్తుంది. ఆ తర్వాత వారి జీవితాలు ఎలాంటి మలుపులు తిరిగాయి, అసలు సేతు బ్యాక్‌గ్రౌండ్ ఏంటి, చివరికి ఈ జంట ఎలా ఒకటయ్యారు అనేదే ఈ సినిమా ముఖ్య కథాంశం.

## థియేటర్లో హాయిగా చూస్తూ ప్రేక్షకులు ఎంజాయ్ చేసేలా మా చిత్రం ఉంటుంది

### 'పురుష:' నిర్మాత బత్తుల కోటేశ్వరరావు

కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల సరస్వతి సమర్పణలో బత్తుల కోటేశ్వరరావు నిర్మించిన చిత్రం 'పురుష:'. ఈ మూవీతో పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాకి వీరు వులవల దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్,



సప్తగిరి, కసిరెడ్డి రాజ్ కుమార్, రాయంచ కొక్కుర, విషిక, హాసిని సుధీర్ ముఖ్య పాత్రలను పోషించారు. ఈ సినిమాను మే 22న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాత బత్తుల కోటేశ్వరరావు మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే..

**మీ నేపథ్యం గురించి చెప్పండి?**

నా పేరు బత్తుల కోటేశ్వరరావు. మాది గుంటూరు జిల్లాలోని కారంపూడి. నాకు సినిమా ఫీల్డుతో ఎలాంటి సంబంధం లేదు. కానీ ఇక్కడకు వచ్చాక అందరూ ఎంతో సపోర్ట్ చేస్తున్నారు. ఈ ఇండస్ట్రీలోకి రావడం మంచి పరిణామంగా అనిపిస్తోంది.

**మీ అబ్బాయికి పవన్ కళ్యాణ్ అని పేరు పెట్టారు.. ఎందుకలా?**

'గోకులంలో సీత' చూసిన తరువాత పవన్ కళ్యాణ్ గొప్ప స్థాయికి వెళ్తారని అనిపించింది. ఆ వయసులో నన్ను నేను ఆయనలో చూసుకున్నాను. ఆయన అభిమానిగా మారిపోయాను. నాకు కొడుకు పుడితే ఆయన పేరే పెట్టుకోవాలని అనుకున్నాను. అనుకున్నట్టుగానే మాకు 'తమ్ముడు' సినిమా టైంలో అబ్బాయి పుట్టాడు. ఆయన పేరు పెట్టాను.

**సినిమాల్లోకి రావాలన్న ఆలోచన ఎవరిది?**

సినిమా ఫీల్డ్ అంటే నాకు చాలా ఇష్టం. మా అబ్బాయికి సిగ్గు, బిడియం ఎక్కువ. హీరో అవ్వాలన్న నా కలని మా అబ్బాయి ద్వారా నెరవేర్చుకున్నాను. మా అబ్బాయికి ఉన్న సిగ్గు, బిడియం కూడా ఈ సినిమాల వల్ల పోతుంది. అందుకే మా కొడుకుని హీరోగా చేశాను.

**దర్శకుడితో ఉన్న పరిచయం గురించి చెప్పండి?**

వీరు గారితో సినిమా కంటే ముందు ఓ దర్శకుడితో సినిమా చేయాల్సి ఉంది. కానీ అది కుదరలేదు. ఆ తరువాత సతీష్ ముత్యాల గారు వీరు గారిని పరిచయం చేశారు. కథ చెప్పారు. నాకు బాగా నచ్చింది. మా కన్‌స్ట్రక్షన్ ఆఫీస్‌నే సినిమా ఆఫీస్‌గా మార్చాం.

**'పురుష:'లో మీకు నచ్చిన పాయింట్స్ ఏంటండి?**

'పురుష:' కథ చాలా బాగుంటుంది. ఆయన నెరేషన్ ఇచ్చిన తీరు కూడా డిఫరెంట్‌గా ఉంది. ఇందులోని లవ్ స్టోరీ నాకు చాలా నచ్చింది. ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉంటుంది. ఏదో ఒక భారీ సినిమా తీసేయాలనే కోరిక అయితే నాకు లేదు. మా అబ్బాయికి ఉన్న బిడియం, సిగ్గుని పోగొడితే చాలు అని నాకు అనిపించింది. డబ్బుల కోసం అయితే మూవీ తీయలేదు. లాభాలు ఆశించడం లేదు.

**'పురుష:'లోని పాత్రల గురించి చెప్పండి?**

వీటీవీ గణేష్ గారి పాత్ర అందరినీ నవ్విస్తుంది. ఆయన మాకు ఎంతో సహకరించారు. డేట్స్ విషయంలో ఎంతో హెల్ప్ చేశారు. వెన్నెల కిషోర్ గారి వల్లే కథలో సంఘర్షణ వస్తుంది. సప్తగిరి అద్భుతంగా నటించారు. కసిరెడ్డి గారు చక్కగా నటించారు. మా హీరోయిన్లు అందంగా కనిపించడమే కాకుండా తెరపై చక్కగా నటించారు. అనంత శ్రీరామ్ గారి పాత్ర చాలా స్పెషల్‌గా ఉంటుంది. మా అబ్బాయి గురించి నేను చెప్పను. సినిమా చూసిన తరువాత ఆడియెన్స్ చెప్పాలి.

**'పురుష:' మ్యూజిక్ గురించి చెప్పండి?**

మాకు శ్రవణ్ గారు మంచి మ్యూజిక్ ఇచ్చారు. మా కోసం కీరవాణి గారు కూడా ఓ పాట పాడారు. అది మా అదృష్టం. ఇప్పటికే మా సినిమాలోని పాటలకు మంచి స్పందన లభించింది.

**'పురుష:'ను ఎన్ని థియేటర్లలో విడుదల చేస్తున్నారు?**

'పురుష:' సినిమాని మొత్తంగా మూడు వందల థియేటర్లలో రిలీజ్ చేస్తున్నాం. మే 21 నుంచే రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్స్ వేస్తున్నాం. థియేటర్లో హాయిగా చూస్తూ ప్రేక్షకులు ఎంజాయ్ చేసేలా మా చిత్రం ఉంటుంది.

**ఈ జర్నీలో మీకు ఎప్పుడైనా ఎలాంటి ఇబ్బంది అయినా కలిగిందా?**

'పురుష:' విషయంలో కారు డ్రైవర్లు, లైట్ మెన్స్ నుంచీ ప్రతీ ఒక్కరూ మాకు సహకరించారు. ఓ పది రూపాయలు మిగిల్చేలానే చూశారు. అంతే కానీ నన్ను ఎక్కడా పీడించి డబ్బులు వసూల్ చేసిన దాఖలాలు లేవు. ఈ ప్రయాణం నాకెంతో సాఫీగా సాగినట్టు అనిపించింది. బయట చెప్పినట్టుగా ఇండస్ట్రీలో చెడు వాతావరణం నాకు కనిపించలేదు.

**నెక్స్ట్ ప్రాజెక్టుల గురించి చెప్పండి?**

మా అబ్బాయికి నేను ముందుగానే మాట ఇచ్చాను. మూడు సినిమాలు చేస్తానని చెప్పానని. అప్పటి వరకు మా వాడు నిరూపించుకుని హీరోగా నిలబడితే ఓకే. లేదంటే మళ్లీ మా ఊరికి వచ్చి వ్యవసాయం చేయాలని ముందే చెప్పాను. అలా నేను మా వాడితో కచ్చితంగా నాకున్న స్థోమతలో మూడు సినిమాలు అయితే చేస్తాను.

## రమణి కళ్యాణం మంచి ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్ తో మనసుని హత్తుకునే సినిమా

సూర్య వశిష్ట, దీప్షిక హీరో హీరోయిన్స్ గా విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఫీల్ గుడ్ ఎంటర్టైనర్ రమణి కళ్యాణం. కైట్స్ క్రియేటివ్స్ బ్యానర్ పై విజయ్ ఆదిరెడ్డి, మనోజ్ చింతిరెడ్డి. శ్రీనాథ్ పసుపులేటి, సంజయ్ వెంపరాల నిర్మిస్తున్నారు. కోర్ట్ మూవీ ఫేం రామ్ జగదీష్ డైలాగ్స్ అందిస్తున్నారు. ఈ సినిమా టీజర్ సాంగ్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మే 22న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ట్రైలర్ లాంచ్ అండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ అండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో సూర్య వశిష్ట మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. దర్శకుడు విజయ్ గారు ఎంతో ప్యాషన్‌తో ఈ సినిమా చేశారు. తొలి సినిమాకే ఇలాంటి కథను ఎంచుకోవడం మామూలు విషయం కాదు. చాలా గట్స్ కావాలి. అలాంటి స్క్రిప్ట్‌ను ఎంచుకున్న విజయ్ గారికి ధన్యవాదాలు. రామ్ జగదీష్ గారు అద్భుతమైన డైలాగ్స్ రాశారు. సూరజ్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. పాటలన్నీ కూడా అద్భుతమైన హిట్స్ అయ్యాయి. ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తాయి. మేము చాలా మంచి ప్రయత్నం చేశాం. మీరందరూ సినిమాను ప్రోత్సహిస్తారని కోరుకుంటున్నాను. మే 22న అందరూ థియేటర్లలో ఈ సినిమా చూసి సపోర్ట్ చేయాలని కోరుతున్నాను. హీరోయిన్ దీప్షిక చంద్రన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ట్రైలర్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. అందరూ సినిమా గురించి మంచిగా మాట్లాడటం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి మంచి కథలో నాపై నమ్మకం



పెట్టి అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. విజయ్ గారి విషయంలో నాకు చాలా గర్వంగా ఉంది. ఇది నా డ్రీమ్ ప్రాజెక్ట్. ఈ సినిమాతో నాకు చాలా ఎమోషనల్ కనెక్షన్ వుంది. మేమంతా ఎంతో ప్రేమతో ఈ సినిమా చేశాం. ప్రేక్షకులు కూడా ఆ ప్రేమను అందిస్తారని ఆశిస్తున్నాను. ఈ సినిమా చేసినందుకు చాలా ఆనందంగా ఉంది. అందరూ ఈ సినిమాకు తమ బెస్ట్ ఇచ్చారు. తప్పకుండా ఈ సినిమా మీ అందరినీ అలరిస్తుంది. దర్శకుడు విజయ్ ఆదిరెడ్డి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మే 22న అందరూ తప్పకుండా ఈ సినిమాను థియేటర్లలో చూడాలి. సూరజ్ ఈ సినిమాకు సోల్‌ఫుల్ సాంగ్స్ ఇచ్చారు. పెళ్లి పాట అందరి ఫేవరెట్‌గా మారింది. సినిమా చివరి 20 నిమిషాల్లో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అద్భుతంగా ఉంటుంది. యువరాజ్, జగదీష్ ఈ సినిమాకు రెండు పిల్లర్లలా సపోర్ట్ చేశారు. నేను అనుకున్న దానికి వాళ్లు ప్రాణం పోశారు. డైలాగ్స్‌కు చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. పూర్ణ అద్భుతమైన లిరిక్స్ ఇచ్చారు. ఇందులోని అన్ని పాటలు మీనింగ్‌ఫుల్‌గా ఉంటాయి. మా ఫ్రెండ్స్ ఈ సినిమా నిర్మాణంలో ఎంతో సపోర్ట్ చేశారు. ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. అరవింద్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. సూర్య ఈ కథ వినగానే చేద్దాం అన్నారు. ఆయన పర్ఫార్మెన్స్‌ను బిగ్ స్క్రీన్‌పై చూడడానికి ఎదురుచూస్తున్నాను. దీప్షిక తన పాత్రలో పూర్తిగా ఒదిగిపోయింది. ఈ బ్లైండ్ క్యారెక్టర్ కోసం ఆమె చేసిన హోమ్‌వర్క్‌కు హ్యాట్సాఫ్ చెప్పాలి. ఈ సినిమాతో ఆమెకు చాలా మంచి పేరు వస్తుంది. ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి గారు చాలా డిఫరెంట్ రోల్ చేశారు. ఆయన పాత్రతోనే సినిమా అంతా నడుస్తుంది. ఇది చాలా మంచి కథ. మంచి ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటాయి. సినిమా చూసి బయటకు వచ్చినప్పుడు ఒక స్ట్రాంగ్ ఎమోషన్ ప్రేక్షకుల మనసును హత్తుకుంటుంది. ప్రేక్షకులు మంచి ఫీలింగ్‌తో థియేటర్ నుంచి బయటకు వస్తారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..అందరికీ నమస్కారం.
దర్శకుడు కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. ఇందులో నాకు చాలా మంచి క్యారెక్టర్ ఇచ్చారు. సినిమాలో మనసుకు తగిలే డైలాగ్స్ ఉన్నాయి. రైటింగ్ చాలా బాగుంది. విజయ్ గారు చాలా ప్యాషన్‌తో ఈ సినిమా చేశారు. దీప్షిక చాలా డెడికేషన్‌తో ఈ క్యారెక్టర్ చేసింది. సూర్య కూర్చుని యాక్ట్ చేయడం అంత మామూలు విషయం కాదు. మే 22న ఈ సినిమా విడుదలవుతోంది. థియేటర్లకు వచ్చి ఆస్వాదిస్తారని కోరుకుంటున్నాను. ఇది చాలా మంచి సినిమా. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/A2380